Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 153 | హైదరాబాద్ | ఆదివారం 26 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## ఆర్టీసీ ఇకపై ప్రజా రవాణా విభాగం!

-2లో

- ప్రభుత్వ ఉద్యోగులుగా 38,300 మంది ఆర్టీసీ సిబ్బంది
- ప్రభుత్వంపై ఏటా సుమారు రూ.వెయ్యి కోట్ల భారం
- యూనియన్ ఎన్నికలపై వచ్చే వారం కార్మిక శాఖకు లేఖ
- ఆస్తులు ఆర్టీసీ ఆధీనంలోనే..
- విలీనంపై కార్మికుల వేడుకలు
- కార్మికుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చాం: మంత్రి పొన్నం

# భానుడి ప్రతాపంతో జనం విలవిల

## వడదెబ్బతో నలుగురి మృతి

- మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో 44.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో 44 డిగ్రీలపైనే నమోదు
- పగలు బయట అడుగు పెట్టాలంటేనే జంకుతున్న జనం

రాష్ట్రంలో సూర్యుడి ప్రతాపం కొనసాగుతోంది. పగటి పూట ఎండలు మండిపోతుండటంతో బయటకు వెళ్లాలంటేనే జంకే పరిస్థితి నెలకొంటోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఎండవేడి, ఉక్కపోతలతో జనం అల్లాడుతున్నారు. వడదెబ్బకు నలుగురు ప్రాణాలు కోల్పోయారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపెల్లిగూడెం గ్రామానికి చెందిన సాదుల నరహరి (58) శనివారం వడదెబ్బతో మృతి చెందాడు.



ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు)

రెండు రోజుల క్రితం ఆయన విస్తారాకుల తయారీకి వాడే మోదుగ ఆకుల సేకరణ కోసం వెళ్లి అస్వస్థతకు గురయ్యాడు. శనివారం పరిస్థితి విషమించి మరణించాడు. నరహరికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం రాంపురం గ్రామానికి చెందిన వృద్ధురాలు ఎండీ యాకూబీ (63) వడదెబ్బతో శనివారం మృతి చెందింది. శుక్రవారం ఆమె మిర్చి తొడిమలు తీయటానికి కూలీకి వెళ్లింది. సాయంత్రం అస్వస్థతకు గురైంది. శనివారం కుటుంబసభ్యులు ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయింది. మృతురాలికి భర్త కుమార్తె, కుమారుడు ఉన్నారు. మంచిర్యాల

-2వ పేజీలో

## తెలంగాణ గుండెల్లో

# టీఆర్ఎస్ ఒక్కటే..!

### 'సేన'కు ఆ వైబ్ రావట్లే.. పేరు మారినా.. టీఆర్ఎస్ అంటే కేసీఆర్‌దే



**పులిని చూసి.. నక్క వాత పెట్టుకుందనేది పాత సామెత. ఈ సామెత ఈ రోజు మరోసారి నిజమైంది. భారత రాష్ట్ర సమితి నుంచి బహిష్కరణకు గురైన కేసీఆర్ కుమార్తె, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన పార్టీ పేరును అధికారికంగా ప్రకటించారు. మేడ్చల్ వేదికగా తన సరికొత్త రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర సేన పేరుతో సామాజిక న్యాయం, రాష్ట్ర ఆకాంక్షలను సాధించడమే లక్ష్యంగా పార్టీ పెడుతున్నట్టు తెలిపారు. మొత్తంగా చూసుకుంటే ఆమె ప్రజల్లో బలంగా, వారి గుండెల్లో నిలిచిపోయిన టీఆర్ఎస్‌ను ఓన్ చేసుకునే ప్రయత్నం చేశారని మాత్రం చెప్పక తప్పదు.**

- అదే ఆత్మ.. అదే లక్ష్యం.. తెలంగాణ రాష్ట్ర సేనపై చర్చ
- ఇప్పటికే పలు పార్టీల పుట్టుక
- కేసీఆర్ ఒక్కరికే జనం గుండెల్లో చోటు
- సేన పరిస్థితి ఏమిటో తేల్చేది ప్రజలే..

(ప్రజాతీరు ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్)

తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్) అంటే ప్రజల్లో ఓ వైబ్ ఉంది. ఉద్యమ సమయం నుంచి తెలంగాణ ప్రజల పార్టీగా నిలిచింది. ఆ పేరుతోనే ఉద్యమ నేత కేసీఆర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. పదేళ్ల పాటు తెలంగాణను అందనంత ఎత్తుకు తీసుకువెళ్లారు. తెలంగాణ అభివృద్ధిని దేశానికి రోల్‌మోడల్‌గా చూపించారు. ఈ అభివృద్ధి తమకూ కావాలనే ప్రజల ఆకాంక్ష మేరకు ఆయన జాతీయ రాజకీయాలపై దృష్టి సారించారు. దేశ రాజకీయాల్లో కీలకంగా మారాలనే ఉద్దేశంతో.. పార్టీ పేరులో తెలంగాణ అనే పదం ఉంటే ప్రాంతీయ పార్టీగా పక్కన పెట్టే ప్రమాదం ఉందని భావించిన అధినేత కేసీఆర్ పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చారు. దీంతో తెలంగాణ రాష్ట్ర సమితి(టీఆర్ఎస్) కాస్త భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) మారింది. పేరు మార్పుతో పార్టీ ప్రజలకు దూరమైందన్న వాదన ఉన్నప్పటికీ బీఆర్ఎస్ తన ఆత్మను మాత్రం కోల్పోలేదు. బీఆర్ఎస్ కింది స్థాయి కార్యకర్త నుంచి అగ్రనేత లక్ష్యం ఒక్కటే తెలంగాణ ప్రజల అస్తిత్వం..వారి మంచి. అదే టీఆర్ఎస్‌గా ఉన్నప్పుడైనా.. బీఆర్ఎస్‌గా మారినా.. ఇది మాత్రం నిర్వివాదంశం. ఇప్పుడు కొత్తగా ఒకరు వచ్చి తన పార్టీ పేరు తెలంగాణ రాష్ట్ర సేనా (టీఆర్ఎస్) అని పెట్టుకున్నా.. అప్పటి టీఆర్ఎస్ అన్న వైబ్ మాత్రం రాలేదు. అప్పట్లో ఆ పేరు వింటే తెలంగాణ ప్రజల్లో ఒకలాంటి స్పందన వచ్చేది. ఇప్పుడది కరువైందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

### కవిత కావడం వల్లే చర్చ..

తెలంగాణ కోసం ఈ గడ్డపై ఎన్నో పార్టీలు పురుడు పోసుకున్నాయి. కానీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇక్కడి ప్రజల ఆశలు, ఆశయాలు నెవవేర్చేందుకు కొత్తగా

- మిగతా 2వ పేజీలో



## 9న రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోదీ

### సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో బహిరంగ సభ

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ మే 9న రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారైనట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. అక్కడి నుంచే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని మోదీ వర్చువల్‌గా ప్రారంభించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వరంగల్ టెక్స్‌టైల్ పార్కు, బీబీనగర్ ఎయిమ్స్‌లో కొత్తగా నిర్మించిన హాస్టల్ భవనాలు, ములుగులోని సమ్మక్క-సారలమ్మ విశ్వవిద్యాలయం, ఖమ్మం- దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిని సైతం ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించనున్నారు.



## జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక సిఫార్సులు అమలుకు అనర్హం

-2లో

- వాటి ఆధారంగా చర్యలొద్దు
- కేసీఆర్, హరీశ్ సహ పిటిషనర్లకు ఊరట
- 'కాళేశ్వరం' అవకతవకలపై కమిషన్ ఏకపక్షమేమీకాదు
- వాస్తవాలను తేల్చడానికి చట్టబద్ధంగా నెలకొల్పినదే
- హైకోర్టు తీర్పు



## అజారుద్దీన్, కోదండరాంలకు పచ్చజెండా

### ఎమ్మెల్సీలుగా ఇద్దరి అభ్యర్థిత్వాలకు ఆమోదముద్ర వేసిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా

### ఆర్నెల్ల ఉత్కంఠకు తెర.. వెంటనే గెజిట్ నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్: ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, ప్రొఫెసర్ కోదండరాంల అభ్యర్థిత్వాలకు ఎట్టకేలకు ఆమోదం లభించింది. దీంతో ఆర్నెల్ల ఉత్కంఠకు తెరపడింది. గతేడాది ఆగస్టులో వీరిద్దరినీ గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం సిఫార్సు చేసింది. అప్పట్నుంచి దస్త్రం గవర్నర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉంది. ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను కలిసి ఎమ్మెల్సీల అభ్యర్థిత్వాల ఆమోదానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో శనివారం గవర్నర్ శివప్రతాప్ శుక్లా వీరిద్దరి అభ్యర్థిత్వాలకు ఆమోద ముద్ర వేయడంతో.. వెంటనే ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది.

### అజర్‌కు ఊరట

అక్టోబరు 31న మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజారుద్దీన్ ఆరునెలల్లోగా శాసనసభ లేదా శాసన మండలికి ఎంపిక కావాల్సి ఉంది. ఈ నెలాఖరు నాటికి ఆరు నెలల గడువు ముగుస్తోంది. ఆ లోపు ఆయన ఎమ్మెల్సీ అభ్యర్థిత్వానికి

- మిగతా 2వ పేజీలో



-2లో

# ఏరోస్పేస్ కేంద్రంగా రాష్ట్రం

- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ: సీఎం రేవంత్‌రెడ్డి
- శ్రీహరికోటలోని అంతరిక్ష కేంద్రానికి 'స్కైరూట్ విక్రమ్-1' రాకెట్
- జెండా ఊపి సాగనంపిన ముఖ్యమంత్రి



# రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదర్బార్‌లు

### ప్రజల సమస్యలను అక్కడికక్కడ పరిష్కరించడమే లక్ష్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి: ప్రజాసమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదర్బార్‌లు నిర్వహిస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజాదర్బార్ రూపంలో ప్రభుత్వాన్ని ప్రజల ముంగిటకు

- మిగతా 2వ పేజీలో

# భానుడి ప్రతాపంతో జనం విలవిల

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా తాండూర్ మండలం రేచిని గ్రామానికి చెందిన కొట్రంగి జయరాం (40) వడదెబ్బతో మృతి చెందాడు. సూర్యాపేట జిల్లా అర్వపల్లి గ్రామానికి చెందిన మామిడి నరసింహ(51) వడదెబ్బకు గురై శనివారం చనిపోయాడు. మంచిర్యాల జిల్లా కాసిపేట కొండాపూర్, చెన్నూరు మండలం కొమ్మెరలో శనివారం 44.3 డిగ్రీలు, జగిత్యాల జిల్లా మేడిపల్లి, మల్లాపూర్ మండలం రాఘవపేటలో 44.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కోరుట్ల మండలం అయిలాపూర్, రాయికల్ మండలం అల్లీపూర్, ఇబ్రహీంపట్నం మండలం గోదూర్, బీర్‌పూర్ మండలం కొల్వాయి, ధర్మపురి మండలం జైన, రాయికల్‌లలో 44.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కుమరంభీం ఆసిఫాబాద్‌లో 44.2, దహెగాం మండలం కంచవెల్లి, సిర్పూర్(టి) మండలాల్లో 44.1, పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్, రామగుండం మండలం మైలారం, కల్వచర్ల, పెద్దపల్లి మండలం పాల్తెంలో 44.2 డిగ్రీలు, అంతర్గాం మండలం ఆకెనపల్లిలో 44.1, సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లిలో 44 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో 44 డిగ్రీలపైనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మోర్తాడ్‌లో 44.2, మల్కాపూర్, కోటగిరి, మంచిప్పలలో 44.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో 42 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బాన్సువాడ మండలం కొల్లూర్, పాల్వంచ మండలం ఎల్పుగొండలో అత్యధికంగా 43.8, మద్నూర్ మండలం మేనూరులో 43.7, పిట్లం 43.5, కామారెడ్డి 43.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లాలో సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 43.8 డిగ్రీలుగా నమోదయ్యాయి. భూపాలపల్లిలో 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మెదక్ జిల్లా శివ్వంపేటలో 43.8, సిద్దిపేట జిల్లాలోని సముద్రాల, పోతరెడ్డిపల్లిలో 43.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# అజారుద్దీన్, కోదండరాంలకు పచ్చజెండా

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ ఆమోదముద్ర వేయనిపక్షంలో..మంత్రి పదవిని వదులుకోవడమో లేదా ఆయనతో రాజీనామా చేయించి... మళ్లీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించడమో చేయాల్సి ఉండేది. గవర్నర్ ఆమోదంతో ఆయనకు ఊరట లభించినట్లయింది. గత భారాస ప్రభుత్వం 2023లో దాసోజు శ్రవణ్, సత్యనారాయణలను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేట్ చేసింది. అప్పటి గవర్నర్ ఆమోదం తెలపలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారి స్థానంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీఖాన్‌ల పేర్లను సిఫార్సు చేసింది. గవర్నర్ ఆమోదముద్ర వేయడంతో ఇరువురూ ప్రమాణ స్వీకారం కూడా చేశారు. దీనిపై దాసోజు శ్రవణ్ కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 2025 ఆగస్టులో ప్రొఫెసర్ కోదండరాంతోపాటు ఆమీర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్ పేరును మరోసారి సిఫార్సు చేసింది. సుప్రీంకోర్టులో కేసు కారణంగా పూర్వ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలపలేదు. వీరిద్దరి అభ్యర్థిత్వంపై నిర్ణయం తీసుకోవడానికి ఈ వ్యాజ్యం అడ్డంకి కాదని, గవర్నర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే హైకోర్టును ఆశ్రయించవచ్చని ఇటీవల సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో జిష్ణుదేవ్ వర్మ ఆమోదించేందుకు సానుకూలంగా ఉన్నారనే ప్రచారం జరిగింది. అంతలోనే ఆయన బదిలీ కావడం.. ఆ స్థానంలో శివప్రతాప్ శుక్లా బాధ్యతలు స్వీకరించడంతో నిర్ణయం పెండింగ్‌లో ఉండిపోయింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి ఇటీవల నూతన గవర్నర్‌తో సమావేశమయ్యారు. తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు గవర్నర్‌ను కలిసి ఎమ్మెల్సీల అభ్యర్థిత్వాలపై చర్చించారు. ఎట్టకేలకు శనివారం ఆమోద ముద్ర లభించిన నేపథ్యంలో అజారుద్దీన్‌కు మంత్రిగా కొనసాగడానికి అడ్డంకి తొలగిపోయింది. శాసన మండలిలోకి ప్రవేశించడానికి ప్రొఫెసర్ కోదండరాంకు మార్గం సుగమమైంది.

హైదరాబాద్, న్యూస్‌టుడే: మంత్రి పదవిపై తనకు ఆశ లేదని, ప్రజాసేవకే ప్రాధాన్యం ఇస్తానని ప్రొ.కోదండరాం స్పష్టంచేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థిత్వానికి గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆమోదం తెలిపిన నేపథ్యంతో మంత్రి పదవి దక్కుతుందంటూ జరుగుతున్న ప్రచారంపై.. మీడియా సమావేశంలో ఆయన స్పందించారు. 'ఉద్యమ కాలం నుంచి ప్రజల పక్షానే ఉన్నా. భవిష్యత్తులోనూ శాసనమండలి వేదికగా ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పని చేస్తా. వ్యక్తిగత లాభం కంటే ప్రజా ప్రయోజనాలే నాకు ముఖ్యం' అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, ప్రొ.కోదండరాం అభ్యర్థిత్వాలకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆమోదం తెలపడంపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ శనివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. సమాజానికి సేవ చేసిన వ్యక్తులకు శాసనమండలిలో స్థానం కల్పించడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఉద్యమ అనుభవం, సామాజిక అవగాహన, ప్రజా సమస్యలపై స్పష్టత ఉన్న నాయకుల అవసరం ఉందన్నారు.

### జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక సిఫార్సులు

# అమలుకు అనర్హం

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై ఏర్పాటైన జస్టిస్ ఘోష్ కమిషన్ చేసిన నిర్ధారణలు, పరిశీలనలు అమలుకు అనర్హమని హైకోర్టు పేర్కొంది. వాటి ఆధారంగా పిటిషనర్లయిన మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితాసభర్వాల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్.కె.జోషిలపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని స్పష్టం చేసింది. అయితే జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ 2024 మార్చి 14న జారీ చేసిన జీవో 6 ఏకపక్షం, చట్టవిరుద్ధం కాదని, అంతేగాకుండా రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించలేదని పేర్కొంది. జీవో 6ను సవాలు చేస్తూ కేసీఆర్, హరీశ్‌రావు, స్మితా సభర్వాల్, ఎస్.కె.జోషిలు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్‌లను హైకోర్టు పాక్షికంగా అనుమతిస్తూ బుధవారం తీర్పు వెలువరించింది. జీవోను రద్దు చేయాలని, కమిషన్ నివేదిక చెల్లదని ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం అన్ని పక్షాల వాదనలను, ఇరుపక్షాలు సమర్పించిన పలు సుప్రీంకోర్టు తీర్పులను పరిశీలించింది. "జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో ఏకపక్షం, చట్టవిరుద్ధం కాదు. రాజ్యాంగానికి, 1952 కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టంలోని సెక్షన్ 3కు విరుద్ధమేమీ కాదు. అయితే కమిషన్ చేసిన నిర్ధారణలు, పరిశీలనలు పిటిషనర్ల పేరు ప్రతిష్ఠలకు హానికరంగా ఉన్నాయి. వారిపై నిందారోపణలు చేసే ముందు వాటికి సంబంధించిన ఆధారాలను అందించాలి. సాక్షులను ప్రశ్నించే అవకాశం ఇవ్వాలి. అలా చేయకపోవడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా, కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టంలోని సెక్షన్ 8 కింద ఉన్న చట్టబద్ధ రక్షణలను ఉల్లంఘించేలా ఉన్నాయి. అందువల్ల ఈ నిర్ధారణలు, పరిశీలనలు ఆచరణాత్మకం కావు. వాటి ఆధారంగా పిటిషనర్లపై ఎలాంటి చర్యలు తీసుకోరాదు" అని ధర్మాసనం 102 పేజీల తీర్పు వెలువరించింది. "మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడానికి కారణాలను పరిశీలించాలని ప్రభుత్వం నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీని (ఎన్డీఎస్ఏను) కోరింది. ఎన్డీఎస్ఏ నివేదికలోని అంశాల మేరకు వాస్తవాల విచారణకు, ప్రైవేటు ఏజెన్సీలకు, కాంట్రాక్టర్లకు పరిమితికి మించి కాలపరిమితి పొడిగింపులు..పనులకు సంబంధించి తప్పుడు ధ్రువీకరణ పత్రాల జారీ.. బ్యాంక్ హామీలను ముందే విడుదల చేయడం వంటి అంశాల్లో అధికారులు, సంస్థలు అనుచిత లబ్ధి కల్పించి ఉంటే వారిని గుర్తించి, వారి బాధ్యతలను నిర్ధారించడానికి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. లోపాల వల్ల ఆర్థిక పర్యవసానాలను అంచనా వేసే బాధ్యతను కూడా కమిషన్‌కు అప్పగించింది. ప్రభుత్వ సొమ్ముతో పెద్దఎత్తున చేపట్టే ప్రాజెక్టులలో లోపాలు, నిర్లక్ష్యాలు, పొరపాట్లు, తప్పులను గుర్తించడమేగాకుండా సరిదిద్దడానికి, పునరావృతం కాకుండా నివారించడానికి ఇలాంటి కమిషన్‌లను ఏర్పాటు చేస్తారు. ఇలాంటి నిర్ధారణలను సాధారణమైనవిగా, ఎలాంటి నష్టంలేనివిగా పరిగణించలేం. విచారణ కమిషన్ నిర్ధారణల వల్ల ప్రభావితమయ్యే వ్యక్తుల ప్రతిష్ఠకు రక్షణ కల్పించే ఉద్దేశంతోనే చట్టంలో సెక్షన్ 8బి ఉంది.

# ఏరోస్పేస్ కేంద్రంగా రాష్ట్రం

### పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ: సీఎం రేవంత్‌రెడ్డి

### శ్రీహరికోటలోని అంతరిక్ష కేంద్రానికి 'స్కైరూట్ విక్రమ్-1' రాకెట్

### జెండా ఊపి సాగనంపిన ముఖ్యమంత్రి



ఏరోస్పేస్ రంగంలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని... 2047 నాటికి అంతర్జాతీయ నాయకత్వ స్థానానికి చేరడమే లక్ష్యమని అందుకు తగ్గ విధానాలను తమ ప్రభుత్వం రూపొందిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న స్పేస్‌టెక్ అంకురం స్కైరూట్ దేశంలోనే తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1' ప్రయోగాన్ని జూన్‌లో నిర్వహించేందుకు సన్నాహాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో రాకెట్ ఫ్లైట్ హార్డ్‌వేర్‌ను హైదరాబాద్‌లోని సంస్థ మ్యాక్స్-క్యూ క్యాంపస్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రానికి పంపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి శనివారం జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి స్కైరూట్ బృందాన్ని అభినందిస్తూ... రాకెట్ రూపకల్పన, అభివృద్ధి పూర్తిగా హైదరాబాద్‌లోనే జరగడం ఎంతో గర్వకారణమన్నారు. 2022లో తొలి రాకెట్‌ను ప్రయోగించిన ఈ సంస్థ, ఇంత తక్కువ సమయంలోనే ఉపగ్రహాల ప్రయోగ స్థాయికి చేరడం అద్భుత విజయమని కొనియాడారు.

### ఇంజినీరింగ్ ఎగుమతుల్లో వృద్ధి

'కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 2023-24, 2024-25 మధ్య ఇంజినీరింగ్ ఉత్పత్తుల ఎగుమతుల్లో తెలంగాణ దేశంలోనే అత్యధికంగా 117.9% వృద్ధి నమోదు చేసింది. విమాన విడిభాగాలు, రక్షణ పరికరాల ఎగుమతులే ఈ వృద్ధికి ప్రధాన కారణం. బలమైన విధానాలు, మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్య పర్యావరణ వ్యవస్థ ద్వారా స్కైరూట్ లాంటి సంస్థలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ(వైఐఎస్‌యూ), అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్(ఏటీసీ)ల ఏర్పాటు, పాలిటెక్నిక్ కళాశాలల ఉన్నతీకరణ చెపట్టింది. కోర్సుల సిలబస్ పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా, అంతటా ఒకేలా ఉండేలా ఏటీసీలతోపాటు, పాలిటెక్నిక్ కళాశాలలను సైతం స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురానున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కో విద్యార్థిపై ఏడాదికి రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తున్నా, ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. దీన్ని పరిష్కరించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాం' అని సీఎం పేర్కొన్నారు.

### నెలకో రాకెట్ లక్ష్యం

స్కైరూట్ ఏరోస్పేస్ సీఈఓ పవన్ కుమార్ చందన; సీఓఓ, సహ-వ్యవస్థాపకుడు నాగ భరత్ డాకా మాట్లాడుతూ 'వచ్చే ఏడాది కల్లా నెలకు ఒక రాకెట్ ఉత్పత్తి చేసి, కక్ష్యలోకి పంపే స్థాయికి చేరుకోవాలన్నది మా లక్ష్యం. ఈ తరగతికి చెందిన రాకెట్లలో ప్రపంచంలోనే అత్యంత తక్కువ ఖర్చుతో విక్రమ్-1 రూపొందించాం. దీని తయారీలో 90 శాతానికి పైగా స్వదేశీ విడిభాగాలనే ఉపయోగించాం. కార్బన్ కాంపోజిట్ నిర్మాణం వల్ల రాకెట్ బరువు చాలా వరకూ తగ్గి, ఖర్చు ఆదా అవుతోంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా అంతరిక్ష మార్కెట్ విలువ 600 బిలియన్ డాలర్లు (సుమారు రూ.55.80 లక్షల కోట్లు)కాగా, 2035 నాటికి ఇది మూడింతలై 1.8 ట్రిలియన్ డాలర్ల(సుమారు రూ.167.4 లక్షల కోట్ల)కు చేరుకుంటుందని అంచనా. అమెరికా, ఐరోపా, ఆసియా పసిఫిక్ దేశాలతోపాటు, భారత ప్రభుత్వ ఉపగ్రహాలను ప్రయోగించడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లో వాటా దక్కించుకోవాలని భావిస్తున్నాం. భవిష్యత్తులో విక్రమ్-2తోపాటు క్రయోజెనిక్ ప్రొపల్షన్, పెద్ద రాకెట్లను అభివృద్ధి చేసేందుకు అతిపెద్ద ప్రైవేట్ స్పేస్ కేంద్రం 'ఇన్ఫినిటీ క్యాంపస్'లో మరిన్ని పెట్టుబడులు పెడతాం. వృద్ధి ప్రణాళికల కోసం ఈ ఏడాది చివర్లో ఈక్విటీ రూపంలో మరిన్ని నిధులు సమీకరిస్తాం' అని తెలిపారు. 'స్కైరూట్ లాంటి సంస్థలు స్కిల్ యూనివర్సిటీతో భాగస్వాములు కావాలి' అని సీఎం రేవంత్ సూచించగా పవన్ కుమార్ చందన సానుకూలంగా స్పందించారు. మల్లేపల్లిలోని ఏటీసీని సందర్శించాలని స్కైరూట్ బృందాన్ని సీఎం ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రీన్‌కో గ్రూపు సీఈఓ, ఎండీ అనిల్ కుమార్ చలమలశెట్టి, స్కైరూట్ లిక్విడ్ ప్రొపల్షన్ వైస్ ప్రెసిడెంట్ జ్ఞానగాంధీ పాల్గొన్నారు.

### విక్రమ్-1 విశేషాలివీ...

మనదేశంలో తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్. ఉపగ్రహాలను వాణిజ్యపరంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టే సామర్థ్యంతో దీన్ని అభివృద్ధి చేశారు. ఇది 23 మీటర్ల ఎత్తు(7 అంతస్తుల భవనం) ఉంటుంది. ఇది 300 కిలోల బరువున్న చిన్న ఉపగ్రహాలను(పేలోడ్) కక్ష్యలోకి చేరవేసే సామర్థ్యం కలిగి ఉంది. తొలి ప్రయోగం దృష్ట్యా ప్రస్తుతం 100 కిలోల లోపే కక్ష్యలోకి పంపిస్తున్నారు. 3డీ ప్రింటింగ్, డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ సాంకేతికత సాయంతో, నాలుగేళ్లలో రూపొందించారు. ఇప్పటికే ప్రొపల్షన్ శ్రీహరికోటకు చేరింది. మిగతా విడిభాగాలను తరలించడం ప్రారంభమైంది. అక్కడ వాటన్నింటినీ అనుసంధానం చేస్తారు.

# టీఆర్ఎస్ ఒక్కటే..!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్ర సేనను స్థాపించినట్టు కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవిత చెప్పుకొచ్చారు. ఇదే చర్చనీయాంశంగా మారింది. పార్టీ పెట్టింది వేరే ఎవరైనా ఇంత చర్చ జరిగేది కాదు. సొంత కూతురై.. తన సొంత పార్టీ పేరు స్ఫూరించేలా పార్టీ పెట్టడం ఇపుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. అంతేకాదు టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన ఏప్రిల్ 27కు రెండు రోజులు ముందే ఈ పార్టీని ప్రకటించడం కాకరేపుతోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఈ గడ్డపై ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ జన సమితి, వైఎస్ షర్మిలా వైయస్ఆర్ టీపీ పార్టీని పెట్టారు. అటు బీసీల రాజ్యాధికారం కోసం తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించారు. వాస్తవంగా చెప్పాలంటే తెలంగాణ కోసమే కేసీఆర్ 2001లో టీఆర్ఎస్‌ను స్థాపించారు. అంతకు ముందు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా సమితి పార్టీని స్థాపించి ఆ తర్వాత కాంగ్రెస్ లో విలీనం చేశారు. అటు జానా రెడ్డి కూడా తెలుగు మహానాడు పార్టీని తెలంగాణ రాష్ట్ర కోసం ఏర్పాటు చేశారు. ఆ తర్వాత టైగర్ ఆలె నరేంద్ర తెలంగాణ సాధన సమితి, విజయశాంతి కూడా 'తల్లి తెలంగాణ' పార్టీని స్థాపించారు. నరేంద్ర, విజయశాంతి ఆ తర్వాత తమ పార్టీని టీఆర్ఎస్‌లో విలీనం చేశారు. తెలుగు దేశం పార్టీలో నెంబర్ టూగా ఉన్న దేవేందర్ గౌడ్ కూడా 'నవ తెలంగాణ ప్రజా పార్టీ'ని స్థాపించారు. ఈ పార్టీ గుర్తుతో ఎన్నికల్లో పోటీ చేయకుండానే.. చిరంజీవికి సంబంధించిన ప్రజారాజ్యంలో ఈ పార్టీని విలీనం చేశారు. ఆ తర్వాత ప్రజారాజ్యం కాంగ్రెస్‌లో విలీనం కావడంతో దేవేందర్ గౌడ్ తిరిగి తెలుగు దేశం పార్టీలో చేరారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మన పార్టీని స్థాపించారు. అప్పట్లో ఇతను కూడా ప్రజారాజ్యంతో పొత్తు పెట్టుకొని ఎన్నికల బరిలో దిగారు. అటు తెలంగాణ ప్రజాసమితి పేరుతో ప్రొఫెసర్ కొత్త పార్టీని స్థాపించినా తెలంగాణలో పెద్దగా ప్రభావం చూపించలేదు. మొత్తంగా తెలంగాణలో చెన్నారెడ్డి తర్వాత అంతగా ప్రభావం చూపించిన నేతగా కేసీఆర్.. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో సఫలమయ్యారు. తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయ్యారు. తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ ముందు.. కేసీఆర్ తర్వాత అనేంతగా తనదైన ముద్ర వేశారు. మరేనేతకు తెలంగాణ ప్రజలు చోటివ్వలేదు. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఆయన కూతురు కల్వకుంట్ల కవిత.. తెలంగాణ రాష్ట్ర సేనతో రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపిస్తారనేది రాబోయే రోజుల్లో ప్రజలే నిర్ణయిస్తారు.

### రాష్ట్రవ్యాప్తంగా

# ప్రజాదర్బార్‌లు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొస్తున్నామని, సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన మేరకు తొలుత ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోనే శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఈ మేరకు శనివారం నేలకొండపల్లి మండలం రావిగూడెం క్లస్టర్‌గా... దాని పరిధిలోని పది గ్రామాల ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ప్రజలు చెప్పులరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగినా సమస్యలు పరిష్కారం కాలేదని ఆక్షేపించారు. అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదనేదే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. కేవలం సభలు, వినతిపత్రాల స్వీకరణతో సరిపెట్టకుండా ప్రతి పంచాయతీకి అధికారులను కేటాయించి సమస్యలను లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. పరిష్కారానికి వీలున్న వాటిపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమస్య ఏదైనప్పటికీ... న్యాయమైనదైతే ఇంటి పెద్ద కొడుకుగా పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ నెల 27 నుంచి ఉమ్మడి జిల్లాల వారీగా రెవెన్యూ, గృహనిర్మాణ శాఖలపై కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో కలిసి సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఇకపై ప్రజా రవాణా విభాగం!

- ప్రభుత్వ ఉద్యోగులుగా 38,300 మంది ఆర్టీసీ సిబ్బంది
- ప్రభుత్వంపై ఏటా సుమారు రూ.వెయ్యి కోట్ల భారం
- యూనియన్ ఎన్నికలపై వచ్చే వారం కార్మిక శాఖకు లేఖ
- ఆస్తులు ఆర్టీసీ ఆధీనంలోనే.. విలీనంపై కార్మికుల వేడుకలు
- కార్మికుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చాం: మంత్రి పొన్నం



హైదరాబాద్, ఏప్రిల్ 25 : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ మొదలైంది. మంత్రివర్గ ఉపసంఘం, నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ ప్రక్రియ తర్వాత ఆర్టీసీ.. ప్రజా రవాణా విభాగం (పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్)గా మారనుంది. దేశంలో పంజాబ్, హరియాణా, ఆంధ్రప్రదేశ్ తర్వాత నాలుగో రాష్ట్రంగా తెలంగాణలో ఈ విలీనం జరగనుంది. దీంతో 38,300 మంది ఆర్టీసీ సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు పొందనున్నారు. తద్వారా వారికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పూర్తిస్థాయి ఉద్యోగ భద్రత, వేతన సవరణలు, పదవీ విరమణ ప్రయోజనాలు లభిస్తాయి. విలీనంతో ప్రభుత్వంపై ఏటా సుమారు వెయ్యి కోట్ల భారం పడనుంది. ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనమైనా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆర్టీసీ ఆస్తులన్నీ సంస్థ ఆధీనంలోనే ఉంటాయి. వాటిని ప్రభుత్వం ఆదాయ వ న ం ౕ ు ల ు గా మార్చుకునేందుకు నిర్ణీత కాలానికి లీజుకు ఇచ్చే అవకాశం ఉంటుంది.

### ఏపీలో జీతాలు పెరిగింది ఇలా...

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ప్రభుత్వంలో విలీనం తర్వాత మెజారిటీ ఉద్యోగుల వేతనాల్లో పెరుగుదల నమోదైంది. విలీనానికి ముందు, ఆ తర్వాత మూల వేతనాలు పరిశీలిస్తే... శ్రామిక్ జీతం రూ.16,890 నుంచి రూ. 20 వేలకు పెరిగింది. కండక్టర్ వేతనం రూ.19,580 నుంచి రూ.25,220కు, డ్రైవర్ గ్రేడ్-2 వేతనం రూ.21,390 నుంచి రూ.27,500కు, జూనియర్ అసిస్టెంట్ వేతనం రూ.21,670 నుంచి రూ.25,220కు, మెకానిక్ వేతనం రూ.20,200 నుంచి రూ.25,280, ఆర్టీసీ కానిస్టేబుల్ వేతనం రూ.19,580 నుంచి రూ.23,780కు, అసిస్టెంట్ మేనేజర్ వేతనం రూ.41,140 నుంచి రూ.48,440కి పెరిగింది. తెలంగాణలోనూ విలీనం తర్వాత ఆర్టీసీ ఉద్యోగుల వేతనాల్లో పెరుగుదల నమోదు కానుంది. అయితే సంస్థ నుంచి సిబ్బందికి అందుతున్న బోనస్, ఓవర్ టైం వేతనం, ఈఎ?సఐ సహా మోటారు వాహనాల చట్టం ప్రకారం అందే ప్రయోజనాల్లో కొన్ని వర్తించవు. ఆర్టీసీలో యూనియన్ల పునరుద్ధరణ, ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం అంగీకరించింది. వచ్చే వారం యూనియన్ నాయకులతో ఆర్టీసీ బోర్డు సమావేశమై అనంతరం ఎన్నికల నిర్వహణపై కార్మిక శాఖకు లేఖ రాయనున్నట్లు సమాచారం. అయితే నిబంధల ప్రకారం ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనం అయ్యే వరకే యూనియన్లు మనుగడలో ఉంటాయని సీనియర్లు చెబుతున్నారు. విలీన ప్రక్రియ పూర్తయితే యూనియన్లు కొనసాగవని, అసోసియేషన్లు పనిచేస్తాయంటున్నారు. యూనియన్ల తరహాలో అసోసియేషన్లు పనిచేసేందుకు చట్టపరంగా అవకాశం లేకుండా పోతుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు

తమ డిమాండ్లు పరిష్కారం కావడంతో ఆర్టీసీ కార్మికులు శనివారం రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకలు నిర్వహించారు. చర్చల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు వీలైనంత త్వరగా అయలయ్యేలా చూడాలని కోరారు.

### చరిత్రాత్మక నిర్ణయం: మంత్రి పొన్నం

ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని రవాణా శాఖ మం త్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వారి చిరకాల స్వప్నాన్ని నెరవేరుస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. ఆర్టీసీ సమ్మె విరమణ, చర్చలు, ప్రభుత్వ నిర్ణయాలపై డీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, అధికార ప్రతినిధులతో పొన్నం శనివారం జూమ్ సమావేశం నిర్వహించారు. విలీనం, కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటనపై ఆర్టీసీ కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. వారితో కలిసి పార్టీ క్యాడర్ సంబరాలు నిర్వహించాలన్నారు. గత ప్రభుత్వంలో 55 రోజుల సమ్మె చేసినా ఒక్క హామీ నెరవేర్చలేదని, 30 మందికి పైగా మరణించారన్నారు. 'కార్మికులతో మనకు శత్రుత్వం లేదు. వారు మన కుటుంబసభ్యులు. ఆత్మహత్య చేసుకున్న శంకర్‌గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంద'ని చెప్పారు.



## పెద్దమ్మ తల్లి గంగానీళ్ళ జాతర శోభాయాత్రను ప్రారంభించిన ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్

**ఖానాపూర్, ఏప్రిల్ 25 (ప్రజా తీర్పు)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని గంగానీళ్ళ జాతర శోభ యాత్రను ప్రారంభించిన ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్,అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా పెద్దమ్మ తల్లి జాతర కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగానే అమ్మవారి గంగా నీళ్ల జాతర కార్యక్రమం మహిళలతో ఆలయం నుండి గోదావరి నదీతీరం వరకు ప్రారంభమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,పెద్దలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## 15వ డివిజన్ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ దర్ని మధూకర్

**(అరికిల్ల జయకుమార్,ప్రజా తీర్పు మంచిర్యాల ) ఏప్రిల్ 25.**

మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కృషితో పాత వేంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నూతన ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచిర్యాల శాసన సభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కార్పొరేషన్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని , ఎమ్మెల్యే కృషితో త్వరలోనే ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మేయర్ తెలియచేశారు.15 వ డివిజన్ లో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లు వేగవంతంగా పూర్తవుతున్నాయని,రానున్న రోజుల్లో శాసన సభ్యుల సహకారంతో మరిన్ని ఇళ్లు మంజూరు అవుతాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు స్థానిక కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ గోనె సంజయ్ కుమార్ ,మాజీ ఉప సర్పంచ్ తిరుపతి,కాంగ్రెస్ యువ నాయకులు నార్ల మహేందర్,వార్డు స్పెషల్ ఆఫీసర్ శంకర్,హౌసింగ్ బోర్డు ఏఈ చందు,స్థానిక కాంగ్రెస్ నాయకులు,డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



## ఓకే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వయోవృద్ధురాలికి ట్రై సైకిల్ పంపిణీ.

**ఖానాపూర్ ,ఏప్రిల్ 25 (ప్రజా తీర్పు)**

నిర్మల్ జిల్లా లోని ఖానాపూర్ పట్టణం మండలంలోని సింగపూర్ గ్రామంలో గల మచ్చ శంకరవ్వ వయోవృద్ధురాలు నడవలేని పరిస్థితిలో ఉండగా, ఖానాపూర్ పట్టణానికి చెందిన ఓకే ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణంరాజు ఈరోజు ఓకే ఆర్ ఫౌండేషన్ సభ్యులతో సింగపూర్ గ్రామానికి వెళ్లి ఆ వృద్ధురాలికి ట్రై సైకిల్ తో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ గ్రామంలోని గ్రామస్తులు ఓకే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓకే ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి , రవాణా శాఖ మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

**నిర్మల్, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు )**

ఆర్టీసీ కార్మికుల చిరకాల కోరిక సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఆర్టీసీ జే ఏసి,యాజమాన్యం,ప్రభుత్వం తో జరిగిన చర్చలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 32 డిమాండ్ ల తో పాటు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు ప్రకటించడంతో నిర్మల్ డిపోలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.టపాసులు పేల్చి మిఠాయిలు పంచారు. ఎన్నికల్లో ఆర్టీసీ వారికి ఇచ్చిన హామీలు తీర్చిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ తొందరగా చేపట్టాలని, చర్చల్లో ఒప్పందాలన్ని సకాలములో చెల్లించాలని ఉద్యోగులు అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో జే ఏ సి.రీజినల్ నాయకులు ఆర్.గంగాధర్, కే.రమేష్, రాజేశ్వర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో జోరందుకున్న అక్రమ నిర్మాణాలు







- టీ-పాస్ అనుమతులు ఎక్కడ?..
- ఫిర్యాదులపై స్పందన లేక ప్రజలు నేరుగా సీడీఎంఏ, సీఎం దిశగా

**(వినోద్, ప్రజా తీర్పు మేడ్చల్ మల్కాజిగిరి) ఏప్రిల్ 25**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి జి ఎచ్ ఎం సి పరిధిలో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో ఆందోళన రోజురోజుకూ పెరుగుతోంది. వినాయక నగర్ ప్రధాన రహదారుల వెంట షెడ్లు,గాయత్రి నగర్ కాలనీ, మల్కాజిగిరి, మీర్జాల్ గూడ, పి వి న్ కాలనీ, ఓల్డ్ సఫిల్ గూడ దర్గా , నేరేడ్మేట్ త్రి టెంపుల్స్ సమీపంలో వాణిజ్య భవనాలు, అనుమానాస్పద నిర్మాణాలు వేగంగా సాగుతున్నప్పటికీ, వాటికి టీ-పాస్ అనుమతులు ఉన్నాయా లేదా, ఉన్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం, అనేక నిర్మాణాలు సరైన అనుమతులు లేకుండానే కొనసాగుతున్నా సంబంధిత మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఆన్‌లైన్ ద్వారా పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో ప్రజల్లో అసహనం వ్యక్తమవుతోంది. మల్కాజిగిరి మున్సిపల్ కార్యాలయాలకు చేసిన ఫిర్యాదులు పెండింగ్‌లోనే ఉండిపోతుండగా, ఇకపై ఫిర్యాదులను నేరుగా సీడీఎంఏ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు భావిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా అక్రమ నిర్మాణాలపై ప్రత్యేకంగా పనిచేస్తున్న హైడ్రా వంటి సంస్థలకు నేరుగా ఫిర్యాదులు వెళ్తే అయినా అధికారుల్లో చలనం వస్తుందేమోనని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. టీ-పాస్‌లి అనుమతులు లేకుండా నిర్మాణాలు సాగితే వెంటనే నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై సమయానికి స్పందించే వ్యవస్థ తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం ఇలానే కొనసాగితే ప్రభుత్వ ఖాజనకు గండి పడుతుందని ప్రజలు వాపోతున్నారు.



## ప్రతి కట్టడాన్ని గణన చేయాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 25.**

ఇషా స్కూల్ ఆఫ్ నాలెడ్జ్ జగిత్యాల లో నిర్వహింపబడుతున్న జనాభా గణన 2027 లో భాగంగా ఇండ్ల గణన జగిత్యాల మున్సిపల్ మరియు జగిత్యాల రూరల్ మండలాల ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్ల శిక్షణ ను జిల్లా ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మరియు అడిషనల్ ప్రిన్సిపాల్ సెన్సెస్ ఆఫీసర్ బి ఎస్ లత శనివారం పరిశీలించి జన గణన దేశ భవిష్య ప్రయోజనాల కొరకు ఆయా సంక్షేమ పథకాల కొరకు , ప్రణాళిక కు ఈ జన గణన ఉపయోగపడుతుందని కావున ప్రతి కట్టడాన్ని కచ్చా గానీ పక్కా గాని శిథిలావస్థలో ఉన్న దేనిని కూడా వదిలి వేయకుండా అన్నింటినీ గణన చేయాలని ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేయటానికి సూపర్వైజర్లు, ఛార్జ్ ఆఫీసర్లు మరియు మేమంతా ఉన్నాము అని తెలియజేశారు. రేపటి నుండి మొదలయ్యే స్వీయ గణన ప్రతి ఉద్యోగి చేయలని,ఇతరులతో చేసేలా ప్రోత్సహించాలని మరియు ఈ ఇండ్ల గణన ను మన పాఠశాల ల విద్యార్థుల నమోదు పెంచుకునేందుకు ఉపగించుకోవాలని, డ్రాప్ఔట్ లను గుర్తించి వారిని పాఠశాలలకు తిరిగి రప్పించేందుకు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. పి ఆర్ టి యూ అధ్యక్షులు ఆనందరావు గారు మాట్లాడుతూ అడిషనల్ కలెక్టర్ గారు ఉపాధ్యాయులకు ఎదురయ్యే సమస్యలు పరిష్కరిస్తూ మనకు సపోర్టివ్ గా ఉంటున్నారని ఉపాధ్యాయులందరూ కూడా ఇండ్ల గణన కూడా సరియైన కచ్చితమైన సమాచారాన్ని నమోదు చేస్తామని తెలియజేశారు. కార్యక్రమం లో జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీ హకీమ్ గారు, ఉషా స్కూల్ కరస్పాండెంట్ కంది కైలాసం ఫీల్డ్ ట్రైనర్లు మచ్చ రాజశేఖర్,కస్తూరి శ్రీధర్, రాజేందర్ , హరికిరన్, కొక్కుల రాజేష్,రాజశేఖర్ లు పాల్గొన్నారు.



## జగిత్యాల మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గానికి అభినందనలు

### మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఏప్రిల్ 25:**

జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గడ్డం నారాయణ రెడ్డి కి పాలక వర్గానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. పొన్నాల గార్డెన్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె హాజరై, నూతన చైర్మన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం నారాయణ రెడ్డి నిరంతరం కృషి చేస్తారని, వారి నాయకత్వంలో జగిత్యాల మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, జిల్లా గ్రంథాలయం చైర్మన్ దినేష్,తదితర ప్రముఖుల సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త మోహన్, బండ శంకర్, దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, గిరి నాగభూషణం, కౌన్సిలర్లు, మరియు పెద్ద సంఖ్యలో రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా ఆస్తి మేము అమ్ముకున్నాం.. కబ్జా అని పుకార్లు నమ్మొద్దు..

- కత్తులతో రాళ్లతో దాడి చేసి తలలు పగలగొట్టారు..
- వంశపారంపర్యంగా వచ్చిన ఆస్తిలో మాకు పాలు ఉండదా..


**సిద్దిపేట, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు)**



సిద్దిపేట అర్బన్ మండలం రంగాధాంపల్లి సమీపంలో మరియు మైత్రివనం సమీపంలో గల భూ తగాధ విషయం లో రాజకీయ ప్రమేయం ఉందంటూ ఒక మంత్రి పేరు రావడం దురదృష్టకరమని భూ తగాధలో ఉన్న బాధితులు తెలిపారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రంగాధాంపల్లి మరియు మైత్రివనం సమీపంలో గల సర్వేనెంబర్ 974,975,978,988,1005,1006 సర్వే నెంబర్లకు సంబంధించి గత కొంతకాలంగా వస్తున్న రాజకీయ ఆరోపణలు కేవలం తప్పుదారి పట్టించడానికి మాత్రమేనని ఇందులో ఎవరి ప్రమేయం లేదని తమ ఆస్తిని తామే ఇష్టపూర్వకంగా అమ్ముకున్నామన తెలిపారు. రాగం మల్లయ్యకు ఐదుగురు కుమారులు ఉంటే ఒకరు సిద్దిపేట పరిధిలో నివాసం ఉంటున్నారని నలుగురు వరంగల్ పరిధిలో నివాసం ఉంటున్నారని తెలిపారు. 1992 వ సంవత్సరంలో భూ అసలు యజమాని రాగం మల్లయ్య చనిపోయే నాటికి సుమారు 28 ఎకరాల భూమి ఉంది అని అది తమ కుమారులైన ఐదుగురికి సరి సమానంగా పంచి ఆ కాలంలోనే అందరికీ పట్టా పాస్ బుక్కులు ఇచ్చారని తెలిపారు. సిద్దిపేట పరిధిలో నివాసం ఉంటున్న రెండవ కుమారుడు రాగం ఎల్లయ్య తమకు వచ్చిన ఐదు ఎకరాలతో పాటు మిగిలిన నలుగురి కుమారుల ఆస్తిని కూడా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అమ్ముకున్నాడని వారు ఆరోపించారు. అంతేకాకుండా అనేకసార్లు మిగిలిన నలుగురి కుమారులకు ఇక్కడ స్థలం లేదని గొడవలకు దిగినప్పుడు నలుగురి వద్ద ఉన్న పాస్ బుక్ మరియు డాక్యుమెంట్స్ ను సుమారు 1998 నుండి ఇప్పటివరకు అనేకసార్లు అధికారులకు సమర్పించి క్లియరెన్స్ ఆర్డర్స్ తీసుకున్నట్లు వారు తెలిపారు. అయినప్పటికీ దౌర్జన్యం చేస్తూ గొడవలకు దిగుతూ సర్వేకు వచ్చిన అధికారులపై దాడులు చేస్తూ రాగం ఎల్లయ్య కుటుంబ సభ్యులు వారి కుమారులు నానా హంగామా సృష్టిస్తున్నారని ఆరోపించారు. వరంగల్ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారిలో ముగ్గురు కుమారులు 2007వ సంవత్సరంలో తమ అవసర నిమిత్తం తమ పాలుకు వచ్చిన భూమిలోనుండి ఒక్కొక్కరికి రెండు ఎకరాల చొప్పున ఆరు ఎకరాలు అమ్ముకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న నలుగురు కుమారుల ఆస్తిని సుమారు 15 ఎకరాలు తమకు నమ్మకం ఉన్న బాలాజీ రియల్ ఎస్టేట్ పేరిట ఉన్న సంస్థకు అమ్ముకున్నామని తెలిపారు. ఏ అధికారి ఏ రాజకీయ పార్టీ నాయకుడు ఉన్నాడని తమకు సంబంధం లేదని ఒక రియల్ ఎస్టేట్ సంస్థ అన్న నమ్మకంతోనే ఆస్తిని విక్రయించామని పదేపదే రాజకీయ నాయకుల పేర్లు ప్రస్తావించడం దురదృష్టకరమని ఇది సమంజసం కాదని తెలిపారు. తమ ఆస్తిని ఎవరు కబ్జా చేయలేదని తాత ముత్తాతల నుండి వచ్చిన ఆస్తిని వారసత్వంలో భాగంగానే ప్రభుత్వం ఇచ్చిన క్లియరెన్స్ ఆర్డినెన్స్ కాపీల ఆధారంగానే తమ ఆస్తిని విక్రయించుకున్నామని తెలిపారు. సిద్దిపేటలో నివాసముంటున్న రెండవ కుమారుడు రాగం ఎల్లయ్య కుటుంబ సభ్యులకు ప్రస్తుతం సిద్దిపేట పరిధిలో ఉన్న 15 ఎకరాలతో ఎటువంటి సంబంధం లేదని ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. తాము కబ్జాలో లేమని అనే మాట అవాస్తమని కబ్జాలోనే ఉన్నామని సర్వేయర్ తో బౌండరీ కూడా చేయించుకున్నామని అన్ని పూర్తయిన తర్వాతనే స్థలాన్ని విక్రయించామని తెలిపారు. వరంగల్ మరియు సిద్దిపేట పరిధిలో రాగం మల్లయ్య అయిదుగురి కుమారులకు సమాన ఆస్తులు ఉన్నాయని అందులో భాగంగానే మిగిలిన నలుగురు కుమారులు సిద్దిపేటలో తమకు వచ్చిన స్థలాన్ని విక్రయించుకున్నామని ఎవరి ఆస్తిని అక్రమంగా తీసుకోలేదని తెలిపారు. సమావేశంలో బాధితులు రాగం వెంకటేష్ యాదవ్ ,రాగం ఆంజనేయులు యాదవ్,లెదండి సులోచన యాదవ్,ముద్దం లలిత యాదవ్,మదిగాని అనురాధ యాదవ్,పెద్దపులి రేవతి యాదవ్,తెల్జీరు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణన ప్రక్రియపై అధికారులకు దిశానిర్దేశం - కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు)**




శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో సెన్సెస్ -2027 ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు స్వీయ గణన(సెల్ఫ్ ఎమ్యునరేషన్) ప్రక్రియ గూర్చి తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ లకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెన్సస్ 2027లో భాగంగా,జిల్లాలో స్వీయ గణన ప్రక్రియను ఏప్రిల్ 26, 2026 నుండి మే 10, 2026 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెల్ఫ్ ఎమ్యునరేషన్ ప్రక్రియ ప్రచారం చెయ్యడానికి ఏప్రిల్ -26 రోజున జిల్లాలోని స్థానిక ఎమ్మెల్యే, ఏంపి, జడ్జి, ఏంఎల్ సి లకు ముందస్తు సమాచారం అందించి వారి స్వగృహం లో నిర్దేశిత వెబ్‌సైట్ ౹ింవ.ఎవఅంబం.ౖశీజ.ఱఅలో సెల్ఫ్ ఎమ్యునరేషన్, జియో టాగింగ్ ప్రక్రియ ఎమ్యునరేటర్లు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రెండు బ్యాచ్ వారిగా ఎమ్యునరేటర్లకు శిక్షణ అందించామని తెలిపారు. ప్రతి మండలంలో గ్రామాల వారిగా గ్రామాల్లో సర్పంచ్, గ్రామాల్లో పలువురు ప్రముఖులు, మహిళ సమాఖ్య అధ్యక్షులు, సెల్ఫ్ ఎమ్యునరేషన్, జియో టాగింగ్ ప్రక్రియ చేసుకునేల చర్యలు తీసుకోవాలని తహసిల్దార్, ఏంపిడిఓ లను ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు లచే సెల్ఫ్ ఎమ్యునరేషన్ చేయించాలని కమిషనర్ లకు ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి స్వంత గృహాల వద్ద సెల్ఫ్ ఎమ్యునరేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ డిజిటల్ విధానం ద్వారా పౌరులు ఎటువంటి ఆటంకం లేకుండా, ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ ద్వారా తమ ఇంటి వివరాలను నమోదు చేసుకోవచ్చని, తద్వారా గణన ప్రక్రియ మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా మరియు వేగంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సెల్ఫ్ ఎమ్యునరేషన్ ఈ డిజిటల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సెన్సస్ 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో వేగం పెంచాలని ఆదేశించారు. రోజు వారిగా ఇచ్చిన టార్గెట్ ఆధారంగా ఈ నెల 30 వరకు ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ తప్పనిసరిగా పూర్తి పూర్తి చెయ్యాలని తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జెడ్పీసిఈఓ రమేష్, డిపిఓ రవీందర్, సెక్టోరల్ అధికారి రామస్వామి, సూపరిండేంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల ముద్దు ప్రైవేటు పాఠశాల వద్దు

**ఖానాపూర్,ఏప్రిల్25,(ప్రజా తీర్పు)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో పిల్లలతో పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే అన్నప్రాసన గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యాక్రమం . పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొన్న నిర్మల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు ఖానాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ 11వ వార్డు కౌన్సిలర్ రాజుర సత్యం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు అందిస్తున్నటువంటి ప్రతి పథకాలు విద్యార్థులకు తల్లిదండ్రులకు అందేలా ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ సహాయ సహకారంతో ప్రతి ఒక్కరికి అందిస్తున్నామనారు. తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా చూసుకోవాలని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆహారాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిడిపిఓ శ్రీలత, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి , ఆర్పి సునీత , ఏఎన్ఎం పార్వతి , ఏఎన్ఎం లావణ్య , ఆశ కార్యకర్తలు ,మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ డ్రైవర్ మృతికి సింగరేణి కార్మికుల నివాళి

**గోదావరిఖని, ఏప్రిల్ 25 ( ప్రజా తీర్పు)**

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి సంతాప సూచకంగా సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని గనులు, విభాగాలు, ఓసీపీ-5లో కార్మికులు శనివారం ఒక నిమిషం మౌనం పాటించి నివాళులర్పించారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందడం బాధాకరమన్నారు. సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ముందస్తుగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. ఆర్టీసీ అభివృద్ధి కోసం కార్మికులు శ్రమిస్తున్నప్పటికీ వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, యాజమాన్యం విఫలమయ్యాయని విమర్శించారు. శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణ న్యాయం చేసి, ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జీడీకే-2ఏ ఇంక్లైన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సంకె అశోక్, బోగ సతీష్ బాబు, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, చంద తిరుపతి, భక్తి శ్రీనివాస్, అటికేటి రాజు, బొల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల పోరాటం ఘనవిజయం: ఐఎఫ్‌టీయూ

**గోదావరిఖని, ఏప్రిల్ 25 ( ప్రజా తీర్పు)**

సమ్మెలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులకు ఐఎఫ్‌టీయూ (భారత కార్మిక సంఘాల సమాఖ్య) రాష్ట్ర కమిటీ అభినందనలు తెలిపింది. అమరుడు కోలా శంకర్ గౌడ్‌కు జోహార్లు అర్పించింది.ఈ మేరకు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కే విశ్వనాథ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. రెల్లి కృష్ణ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్టీసీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నారని పేర్కొన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ఉద్యోగులను ప్రభుత్వ సిబ్బందిగా గుర్తించడం, వేతన సవరణలు అమలు చేయడం, కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించడం, ఆస్తుల ప్రైవేటీకరణను అడ్డుకోవడం, మహిళా కార్మికులకు సౌకర్యాలు కల్పించడం తదితర 32 డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారని తెలిపారు.గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చినా అమలు చేయలేదని విమర్శించారు. కార్మికుల సమస్యలపై నిర్లక్ష్య ధోరణి కారణంగానే సమ్మెకు దారి తీసిందన్నారు. నర్సంపేటకు చెందిన కోలా శంకర్ గౌడ్ ఆత్మాహుతి చేసుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఆయన త్యాగం రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల్లో ఐక్యతను పెంపొందించిందన్నారు. సమ్మె తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వం మంత్రులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, గుర్తింపు యూనియన్ల నాయకులతో చర్చలు జరిపిందని తెలిపారు.కార్మికులు ఉంచిన 32 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, ఇది ఆర్టీసీ కార్మికుల పోరాట విజయమని ఐఎఫ్‌టీయూ పేర్కొంది.



## సాగర్ రంజన్ సాహూకు ఘన సత్కారం

**రామగుండం, ఏప్రిల్ 25 ( ప్రజా తీర్పు):**

ఎన్‌టీపీసీ సంస్థ హెచ్‌ఆర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సాగర్ రంజన్ సాహూను బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఆయన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై ఆత్మీయంగా చర్చలు జరిగినట్లు తెలిసింది. సాగర్ రంజన్ సాహూ సేవలను పలువురు ప్రశంసించారు. ఆయన నాయకత్వంలో సంస్థ మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమం ముగింపులో పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సత్కారం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు సాగర్ రాజు, సత్యనారాయణ రెడ్డి, బాలయ్య, బీజేపీ నాయకులు జక్కుల పద్మ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 25**



చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ 8వ విడత కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ్ పక్వాడ 8వ విడత కార్యక్రమం ఈనెల 9 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పిల్లలలో మొదటి 6 సంవత్సరాల కాలంలో మెదడు అభివృద్ధి గరిష్టంగా ఉంటుందని, ఈ విషయం ప్రధాన అంశంగా పరిగణలోకి తీసుకుని ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని తెలిపారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి పోషకాహారం అత్యవసరమని, గర్భిణి స్త్రీలు, చిన్నపిల్లలకు సరైన ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మించవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. గర్భిణులు, బాలల పోషకాహారం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, తొలి వేయి రోజులలో సరైన పోషణ, శిశు అభివృద్ధిపై దృష్టి సారించాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా ఆటల ఆధారిత విద్యను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. పోషణ పంచాయతీలు, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలలో స్క్రీన్ టైమ్ తగ్గించే దిశగా తల్లిదండ్రులకు మార్గదర్శకాలు అందించాలని తెలిపారు. నలుగురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, బాలలకు అక్షరాభ్యాసం, గ్రాడ్యుయేషన్ ధ్రువపత్రాల అందజేత కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా స్థానిక సమాజం, తల్లులు, సంరక్షకులను భాగస్వామ్యం చేస్తూ పోషకాహారం పై విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు ఉచితంగా ఒక్కరికి ప్రతి నెల 10 కేజీల బియ్యం అందజేస్తున్న బెంద్రం.శంకరమ్మ

**( వెగ్గళం రాధాకిషన్, ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) ఏప్రిల్ 25**

నర్సక్కపేట గ్రామంలో నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ప్రతి నెల 10 కిలోల చొప్పున బియ్యం అందజేస్తున్న సర్పంచ్ బెంద్రం.శంకరమ్మ మాట్లాడుతూ.. గ్రామంలో నిరు పేదలకు ఒక్కరికీ ప్రతి నెల 10 కిలోల సన్నం బియ్యం ఐదు సంవత్సరాల పాటు అందజేయడం జరుగుతుందన్నారు, నన్ను గెలిపించిన ప్రజల కు నేను చెప్పిన ప్రతి హామి నెరవేర్చుతానన్నారు,ఈ కార్యక్రంలో మాజి సర్పంచ్ ముత్యం.తిరుపతి , ఉప్పులేటి.ప్రశాంత్ , బద్దం.తిరుపతి రెడ్డి , దయాల.శేఖర్, రాగటి.తిరుపతి లబ్దిదారులు,తదితరులు పలుగోన్నారు.



## ఆర్టీసీ డిపోలో మజ్జిగ పంపిణి: డి ఎం పండరి

**నిర్మల్, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు )**

ఎండ తీవ్ర రూపం దాల్చుచున్నందున ఎండలో డ్యూటీ చేసే ఆర్టీసీ ఉద్యోగులకు ఎండదెబ్బ తగలకుండా ఉండేందుకు ఉపశమనం కొరకు నిర్మల్ ఆర్టీసీ డిపోలో మజ్జిగ పంపిణి చేస్తున్నట్లు శనివారం డిపోమేనేజర్ కే పండరి తెలిపారు. డ్యూటీ చేయు కండక్టర్ డ్రైవర్లు తలకు టవెల్ ధరించాలని ఆయన సూచించారు. డ్యూటీ చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి మజ్జిగా పాకెట్ వెంట తీసుకెళ్లాలని ఈ పంపిణి వేసవి కాలం వెళ్లిపోయే వరకు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ ( ఎం ) నవీన్ కుమార్ ,విజలెన్స్ హెడ్ గార్డ్ శ్రీనివాస్ కండక్టర్ , డ్రైవర్లు మెకానిక్ లు విజలెన్స్ సిబ్బంది డిపోమేనేజర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నా రు.

## ఈ నెల 27న ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 25**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల సమస్యలపై ప్రభుత్వం ఈ నెల 27వ తేదీన హైదరాబాద్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినందున 27వ తేదీన రద్దు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని, మే 4వ తేదీ సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఎస్ఐఓ జిల్లా కాన్ఫరెన్స్ విజయవంతం చేయాలి




**పెద్దపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు):**

స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఓ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న పెద్దపల్లి జిల్లా కాన్ఫరెన్స్‌ను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ముజైపుద్దీన్ పిలుపునిచ్చారు.శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఎంబీ గార్డెన్స్‌లో జరిగే సమావేశానికి యువత పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ప్రస్తుతం యువత అక్షరాస్యతలో వెనుకబాటు, లక్ష్యరాహిత్యం, నిరుద్యోగ భయం, సోషల్ మీడియా దుర్వినియోగం, నైతిక విలువల నుంచి దూరమవుతున్న పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ సరైన మార్గదర్శకత్వం లేకపోవడంతో తమ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో యువతకు దిశానిర్దేశం చేసి, స్పష్టమైన జీవిత లక్ష్యాలు ఏర్పరుచుకునేలా, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో కూడిన జీవన విధానాన్ని అలవరుచుకునేలా జాతీయ, రాష్ట్రస్థాయి ప్రముఖుల ప్రసంగాలతో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో మొహమ్మద్ ఆతిఫ్, సయ్యద్ నస్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీఎస్టీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా అమర్‌నాథ్

**పెద్దపల్లి, ఏప్రిల్ 25 (ప్రజా తీర్పు):**



ఆల్ ఇండియా ఎస్సీఎస్టీ ఐక్యవేదిక పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా గాజర్ల అమర్‌నాథ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమ్మయ్య నియామకపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై విశ్వాసంతో కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో సంస్థ బలోపేతానికి కృషి చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తానని పేర్కొన్నారు.



## ఆర్టీసీ విలీనంపై హర్షం

### కరీంనగర్‌లో సీఎం రేవంత్, మంత్రి పొన్నం చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకం

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 25**

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల దశాబ్దాల కలను నెరవేరుస్తూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, 11% పీఆర్సీ ప్రకటించడంతో పాటు అన్ని డిమాండ్లను నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కరీంనగర్‌లో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వన్ డిపో వద్ద సంబరాలు అంబరాన్నంటాయి. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ నేతృత్వంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు, అనంతరం ఆర్టీసీ కార్మిక సోదరులకు కాంగ్రెస్ నేతలు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ " ఆర్టీసీ కార్మిక సోదరులకు ఇది చారిత్రక రోజు.. మాటలు చెప్పి మోసం చేసిన గత పాలకుల కళ్ళు తెరిపించిన రోజు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహకారం, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో నేడు ఆర్టీసీ విలీనం, 11% పీఆర్సీ సాకారమయ్యాయి. ఇది కార్మిక పక్షపాత ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు.దశాబ్దాలుగా కన్నీళ్లు పెట్టుకున్న ఆర్టీసీ కుటుంబాల్లో నేడు వెలుగులు నింపాం. కార్మికుల ఉసురు పోసుకు న్న వాళ్లకు ఇది చెంపపెట్టు. మా ప్రభుత్వం ఎప్పుడూ కార్మికుల పక్షానే ఉంటుంది అని అన్నారు. ఆర్టీసీ కార్మిక సంఘం ఐఎన్టియుసి జిల్లా కార్యదర్శి టి ఆర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంలో విలీనం అంటే మాకు ఉద్యోగ భద్రత. 11% పీఆర్సీ అంటే మా పిల్లల భవిష్యత్తు. మా కుటుంబాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. ముఖ్యమంత్రికి, మంత్రివర్గ సభ్యులకు కరీంనగర్ జిల్లా ఆర్టీసీ కార్మికుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్తాక్ అహ్మద్, కుంభాల రాజు కుమార్,వీర దేవేందర్, శ్రీరాముల రమేష్,ఇమ్రాన్, గడప శ్రీనివాస్, ఇమ్రాన్, పెంట శేఖర్, అరుణ్, శ్రీనివాస్ గౌడ్, వసీం,యూనియన్ నాయకులు టిఆర్ రెడ్డి, ఎన్ కె దాసు, లతోపాటు పలువురు యూనియన్ నాయకులు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర: అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు)**

రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి, గొల్లపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు.

### రైస్ మిల్లుల్లో తనిఖీ

ఎల్లారెడ్డిపేట మండలంలోని శ్రీ లలిత పరమేశ్వరీ, రుద్ర శివ ఇండస్ట్రీస్, శ్రీ రాజరాజేశ్వర ఇండస్ట్రీస్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలని సూచించారు.



## పోతిరెడ్డిపల్లిలో బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు

### సిడబ్ల్యుసి ఎదుట హాజరు పరిచేందుకు బాలిక తరలింపు

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో జరుగుతున్న బాల్యవివాహాన్ని శనివారం అధికారులు అడ్డుకున్నారు. గ్రామంలో బాల్య వివాహం జరుగుతోందని రెండు రోజుల క్రితం 1098కు సమాచారం అందడంతో తహసీల్దార్ సుజాత ఐ . సి.డీ.ఎస్. సిరిసిల్ల సీడీపీఓ ఉమారాణి,సూపర్ వై జర్ వనిత,డీ.సి.పీ.ఓ కవిత, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ స్రవంతి,పోలీసు సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు. బాలిక తల్లిదండ్రులను వివరాలు అడిగినా వారు సహకరించకపోగా తప్పుదోవ పట్టించే సమాచారం ఇచ్చారు. దీంతో అధికారులు బాలిక చదివిన పాఠశాల నుంచి రికార్డులు సేకరించగా, 24-08-2009న జన్మించినట్లు ధృవీకరించారు. బాలిక వయస్సు చట్టపరంగా వివాహానికి తక్కువగా ఉండటంతో తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేసి వివాహాన్ని నిలిపివేశారు. ఈ సమయంలో బాలిక బంధువులు అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. అంగన్వాడి టీచర్ సమాచారం ఇచ్చిందని ఆరోపిస్తూ ఆమెపై దౌర్జన్యం చేయడానికి ప్రయత్నించిన ఘటన కూడా జరిగింది. అనంతరం బాలికను బాలల సంరక్షణ కమిటీ ఎదుట హాజరు పరిచేందుకు సిరిసిల్లకు తరలించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులకు బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని స్పష్టం చేస్తూ, అలాంటి వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలనలో 'ఆశ' కీలక అడుగు

### నియంత్రణపై మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు

**( పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 25**




బాల్య వివాహం అనేది కేవలం చట్టవిరుద్ధమైన పెళ్లి మాత్రమే కాదు అది ఒక బాలిక భవిష్యత్తు, ఆశలు, ఆకాంక్షలపై పడే గాఢమైన మచ్చ అని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పేర్కొన్నారు. పసి వయసులోనే ఆడబిడ్డల భవిష్యత్తును బలికాకుండా కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వారు స్పష్టం చేశారు. నల్సా రూపొందించిన "ఆశ" మార్గదర్శకాలపై కరీంనగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. రాణి ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ మరియు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు 'ఆశ' పై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు ఏ. కిరణ్ కుమార్, పెరుక రంగయ్య, చిట్టి చంద్రప్రకాశ్ రెడ్డి, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ జి. స్వరూపరాణి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ (నల్సా) రూపొందించిన ఆశ కేవలం చట్టపరమైన మార్గదర్శకం మాత్రమే కాదని, అది ఆడబిడ్డలకు రక్షణ కవచమని పేర్కొన్నారు. బాల్య వివాహాల నివారణ కోసం రూపొందించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, బాధితులకు తక్షణ సహాయం అందించేలా 'ఆశ' విధానాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. చట్టాలతో పాటు సామాజిక చైతన్యం కూడా సమానంగా అవసరమని, సమాజం మొత్తం కలిసివస్తేనే బాల్య వివాహాల దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించగలమని అన్నారు. 'ఆశ' విధానంలో భాగంగా బాల్య వివాహాలపై చట్టపరమైన అవగాహన పెంపు, బాధితులకు సామాజిక, న్యాయ పరిరక్షణ, హెల్ప్‌లైన్‌ల ద్వారా తక్షణ సమాచారం అందజేత, చట్టపరమైన తక్షణ చర్యలు బాల్య వివాహం వల్ల బాలికలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, చిన్న వయసులో గర్భధారణతో కలిగే ప్రాణాపాయాలు, విద్యా అవకాశాల కోల్పోవడం వంటి అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చించారు. బాల్య వివాహ నిషేధ చట్టం - 2006 ప్రకారం 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు అబ్బాయిలకు వివాహం జరిపించడం చట్టరీత్యా నేరమని, అలాంటి వివాహాలను ప్రోత్సహించినా లేదా నిర్వహించినా కఠినమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆడపిల్లలను కేవలం పెళ్లిళ్లకు పరిమితం చేయకుండా విద్యలో ప్రోత్సహించి ఉన్నత శిఖరాలకు చేర్చడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలపై సమాచారం కోసం 1098 (చైల్డ్‌లైన్) లేదా 15100 (లీగల్ ఎయిడ్) టోల్ ఫ్రీ నంబర్లకు సంప్రదించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. న్యాయ సలహాలు, సహాయం అవసరమైతే జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను నేరుగా సంప్రదించి ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు కీర్తి శ్రీధర్, నాజియా కుతీజా, సమతా రాణి, అనూష రెడ్డి, నజియా సుల్తానా, అర్చన, ప్రియాంక, డీఎంసీ శ్రీవాణి, సీఓలు సునీత, మానస, పద్మతో పాటు శిక్షణ పొందిన మహిళలు సుమారు 100 మంది పాల్గొన్నారు.



## నాగపల్లి అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే అక్షరాభ్యాసం

**మంథని, ఏప్రిల్25 (ప్రజాతీర్పు)**

మంథని మండలం నాగపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుమ్మడి సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తుకు పునాది అంగన్వాడి స్థాయిలోనే పడుతుందని, విద్యతో పాటు పోషకాహారం కూడా ఎంతో అవసరమని తెలిపారు. పిల్లల అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు సృజన, లక్ష్మీ, అంగన్వాడి హెల్పర్ మమత, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ ని కలిసిన హద్ గామ్ గ్రామస్తులు

**(కపిల్ వాగ్మారే, ప్రజాతీర్పు భైంసా) ఏప్రిల్ 25**

భైంసా పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లోకేశ్వరం మండలం హద్గ్ గామ్ గ్రామస్తులు, ముధోల్ మాజీ శాసన సభ్యులు భోస్లే నారయణ రావు పటేల్ ని మర్యాద పూర్వకంగా కలిసి,తమ గ్రామంలో మక్కల ఉప కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.అందుకు భోస్లే నారయణ రావు పటేల్ సానుకూలంగా స్పందించి సంబంధిత అదికారుకు మాట్లాడి ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హద్ గామ్ గ్రామ సర్పంచ్ రమేష్ గ్రామ వార్డ్ మెంబెర్లు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి సభ్యులు

**(మొక్క ఉపేందర్ ప్రజా తీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఏప్రిల్ 25**



చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి సభ్యులు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి చైర్మన్ చెరుకు నాగభూషణం బిజెపి దివ్యాంగుల కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల పూర్తయిన ఇప్పటివరకు వికలాంగుల సమస్యల గురించి యే ఒకరోజు కూడా ప్రస్తావించలేదు అందుకే కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, దివ్యాంగుల సమస్యల పైన ప్రభుత్వం స్పందించే దిశగా కృషి చేయాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని హైదరాబాదులోని తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి డిమాండ్స్ వికలాంగుల హక్కుల చట్టం 2016 సమర్థవంతంగా పటిష్టంగా అమలు చేయాలని, అన్ని రకాల ఆర్టీసీ బస్సులలో వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయడం. బ్యాక్ లాక్ ఉద్యోగాలు తక్షణమే భర్తీ చేయడం వికలాంగుల పెన్షన్ 6,000 తీవ్రవైకల్యం గల వికలాంగులకు 15,000 పింఛన్ ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే పూర్తి బకాయితో పెన్షన్లు ఇవ్వాలని, ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం స్థానిక సంస్థలు, జిహెచ్ఎంసి ఎన్నికలలో రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, దివ్యాంగులకు అన్ని సౌకర్యాలతో ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని దివ్యాంగుల ఇతర సమస్యలను పరిష్కరించే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించగా కృషి చేస్తానని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తెలియజేశారు కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి. ఈ కార్యక్రమంలో సైదులు యాదవ్, వేణు గౌడ్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు స్మారకార్థం చలివేంద్రం ప్రారంభం

**రామగిరి, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు)**



మంథని నియోజకవర్గం భుదవారంపేట రామయ్యపల్లి గ్రామంలో సతీష్ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారకార్థం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ప్రారంభించాడు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, శ్రీపాదరావు మంథని ప్రాంతానికి అనేక సేవలు చేశారని పేర్కొన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా, ఆయన పేరును సేవా కార్యక్రమాల ద్వారా స్మరించుకోవడం గొప్ప విషయమని అన్నారు. ఆయన పేరుమీద చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనందకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అరేల్లి దేవక్క కొమురన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న, మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మొగిలి నరేష్ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు బావ్ రాజమల్లు, కన్నూరి ఒధేలు, కన్నూరి కరుణాకర్, మాజీ వార్డు సభ్యుడు షిరియెట్టి అశోక్, దేవునూరి రాజేష్, కన్నూరి హరీష్, ఎంజాల స్వామి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- దేగాం లో మహిళ సమైక్యభవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- రాష్ట్రములోనే మొదటి సారిగా భవన నిర్మాణమై ప్రారంభం

**(కపిల్ వాగ్మారే, ప్రజాతీర్పు భైంసా) ఏప్రిల్ 25**




సర్పంచ్ సుష్మరెడ్డి పని తీరు పట్ల అభినందన మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శనివారం భైంసా మండలం లోని దేగాం గ్రామం లో 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామ మహిళ సంఘభవనాన్ని ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 10 శాతం నిధుల తో సంఘ భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. భైంసా మండలానికి 40 కి పైగా భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చే యడం జరిగిందన్నారు. రాష్టంలో నే మొదటి సారిగా భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించినందుకు సర్పంచ్ సుష్మరెడ్డి, అధికారుల పని తీరును అయన అభినందించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలు విన్నవించడం తో దశల వారిగా గ్రామ అభివృద్ది కి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు.సిరాల ప్రాజెక్ట్ ద్వారా దేగాం ఆయకట్టుకు సాగునీరు అందించాలని కోరగా, కొన్ని చోట్ల మచ్కల్ సమీపంలో కాలువను తవ్వేశారని 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి కాలువ ను పూర్తి స్థాయి లో నిర్మించి సాగునీటిని అందిస్తామన్నారు. అభివృధ్యే ధ్యేయం గా తాను ముందుకు సాగుతున్నాని, 28 ప్యాకేజి పూర్తి అయితే నియోజకవర్గం సస్యశామలం అవుతుందన్నారు. అదే విధంగా భూగర్భజాలలను పెంచేందుకు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని డి. ఆర్. డి. ఎ. పి డి. విజయలక్ష్మి సూచించారు. అనంతరం సర్పంచ్ సిరం సుష్మ రెడ్డి మాట్లాడుతూ తాను ఒక సామాన్య మహిళ నుండి సర్పంచ్ గా కావడం లో గ్రామస్తుల ఎమ్మెల్యే సహకారం ఎంతో ఉందన్నారు.గ్రామ అభివృద్ధి కి దశల వారిగా నిధులు ఇస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కు గ్రామస్తులు, మహిళా సంఘ సభ్యులు స్వాగతించి శాలువ తో సత్కరించారు. కార్యక్రమం లో అధికారులు, నాయకులు, ఆయా గ్రామల సర్పంచ్ లు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 25**




ఈరోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ బీఆర్ఆర్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమాన్ని సందర్శించారు. 2026 సంవత్సరానికి ప్రపంచ మలేరియా దినోత్సవ నినాదం "మలేరియాను అంతం చేసే దిశగా కృషి -- ఇప్పుడు మనం చేయగలం, ఇప్పుడు మనం తప్పక చేయాలి" అనే సందేశంతో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించగా, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ వెంకట రమణ ప్రసంగిస్తూ, మలేరియా నివారణకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ఇంటి పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జ్వరం, వణుకు, అలసట వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే మలేరియా నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ, ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు 2030 నాటికి మలేరియా నిర్మూలన లక్ష్య సాధనకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దోమలు పుట్టకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించి నిల్వ నీటిని తొలగించాలని ప్రజలను కోరారు. "దోమలు పుట్టకుండా చూద్దాం -- మలేరియాను తరిమికొడదాం" అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా, పీఓఎంహెచ్ఎన్ డాక్టర్ సనా జవేరియా, ఎన్సీడీ పీఓ డాక్టర్ విప్లవశ్రీ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పద్మజ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు



# పుణ్యక్షేత్రాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**పెద్దపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు):**

జిల్లాలోని పర్యాటక, పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు బీసీ సంఘం నాయకులు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం జాతీయ కోఆర్డినేటర్, సామాజిక ఉద్యమకారుడు ఆకుల స్వామీ వివేక్ పటేల్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాకు ప్రత్యేక పర్యాటక ప్యాకేజీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని రామగిరి ఖిల్లా, ధూళికట్ట బౌద్ధస్తూపం, సబ్బితం జలపాతం, ఓదెల మల్లన్న దేవాలయం, రామునిగుండాల వంటి పర్యాటక, పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని కోరారు. తమ వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించి, పర్యాటక అభివృద్ధికి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు వివేక్ పటేల్ తెలిపారు.



# వార్డు బాటలో మేయర్ మహంకాళి స్వామి

**రామగుండం, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు):**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వార్డు బాట పట్టామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. శనివారం 2వ డివిజన్‌లోని జంఘాలపల్లి, న్యూ పోరట్‌పల్లి తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ వెంగళ బాపుతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎన్‌టీపీసీ నాలా కారణంగా ప్రతి వర్షాకాలంలో ఈ ప్రాంతం ముంపుకు గురవుతోందన్నారు. దశాబ్దాలుగా నాలాలో పూడిక తొలగించకపోవడంతో చిన్న వర్షానికే ఇళ్లలోకి నీరు చేరుతోందన్నారు. సమస్యపై ఎన్‌టీపీసీ అధికారులతో మాట్లాడగా, పూడిక తొలగింపునకు అంగీకరించారని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈసారి వరద ప్రభావం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎస్‌టీకాలనీలో వంతెన నిర్మాణం కోసం కూడా ఎన్‌టీపీసీ అధికారులను కోరినట్లు తెలిపారు. రెండో డివిజన్‌లో కొన్ని ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ అవసరముందని గుర్తించామని, త్వరలో నిర్మాణ పనులు చేపడతామని పేర్కొన్నారు. సింగిల్ ఫేజ్ విద్యుత్ సరఫరాతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు తెలిపారని, వెంటనే త్రీ ఫేజ్ సరఫరా కోసం ఎన్‌పీడీసీఎల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయడంతో పాటు మిడిల్ పోల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వంగిపోయిన, శిథిలావస్థకు చేరిన స్తంభాలను తొలగించాలని సూచించినట్లు తెలిపారు. పైప్‌లైన్లు ఉన్నప్పటికీ కొందరు నల్లా కనెక్షన్లకు దరఖాస్తు చేయలేదని గమనించామని, మున్సిపల్ సిబ్బంది ద్వారా అవగాహన కల్పించి కనెక్షన్లు ఇప్పిస్తామని చెప్పారు. నగరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు కాలువలు, రోడ్లపై చెత్త వేయకుండా సహకరించాలని కోరారు. ఆక్రమణలు చేయవద్దని సూచించారు. మేయర్ ఆదేశాల మేరకు మెప్మా, అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. పలు వీధుల్లో రోడ్లకు అడ్డంగా పెరిగిన పిచ్చి చెట్లు, కొమ్మలను మేయర్ సమక్షంలో తొలగించి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెరుగు భూలక్ష్మి, ఎస్‌ఈ గురువీర, ఈఈ పీవీ రామన్, టీపీఎస్ నవీన్, డీఈఈ జగదీష్, షాభాజ్, ఏఈ జమీల్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, నాయకులు దాసరి విజయ్, వెంగళ పద్మలత, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.



# మే డే విజయవంతానికి పెద్దఎత్తున పాల్గొనాలి కార్మికులకు పిలుపు

### టిఎన్ టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి

**(మదు,ప్రజాతీర్పు సూర్యాపేట) ఏప్రిల్ 25**

ప్రపంచవ్యాప్తంగా కార్మికులు జరుపుకునే పండుగ మే డే (మే 1) కార్యక్రమాలను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున కార్మికులు,ఉద్యోగులు, శ్రమజీవులు పాల్గొనాలని టిఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి పిలుపునిచ్చారు. హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కార్మిక వర్గం స్వాతంత్ర్యం రాకముందు నుంచే అనేక పోరాటాలు చేసి హక్కులను సాధించుకున్నదని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మికులకు మెడలో ఉరితాడు లాంటివని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఐక్య కార్మిక సంఘాలు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అనేక రూపాల్లో ఆందోళనలు చేపట్టినా,ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని అన్నారు. రోమ్ నగరం తగలబడుతున్నప్పుడు నీరో చక్రవర్తి ఫిడేల్వాయించినట్లు,ప్రస్తుత పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే లేబర్ కోడ్లను రద్దు చేయాలని,గతంలో ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు, గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ వర్కర్లను శాశ్వత ఉద్యోగులుగా మార్చాలని డిమాండ్ చేశారు. అంతవరకు కనీసం నెలకు రూ. 26,000వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కష్టాల నాగరాజు, శ్రావణి, కాటయ్య, మేరీ, వెంకన్న, రామారావు, సరిత, వినోద్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కోదండరామ్ కి శుభాకాంక్షలు

### తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల జేఏసీ నాయకుడు మొక్క ఉపేందర్

**(మొక్క ఉపేందర్ ప్రజా తీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఏప్రిల్ 25.**



తెలంగాణ ఉద్యమ రథ సారథి, తెలంగాణ జన సమితి వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ కోదండరామ్ మరోసారి ఎమ్మెల్సీగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోదండరాంకి శుభాకాంక్షలు ప్రకటించిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారుల జేఏసీ నాయకుడు, అర్బన్ లోకల్ బాడీస్ ఫిజికల్లీ చాలెంజ్ పర్సన్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారు, మహాజన చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు మొక్క ఉపేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తు, నిరుద్యోగుల, పేదల ఉన్నతి కోసం చట్టసభలలో తమ వానిని ప్రజా సమస్యలను వినిపించడానికి అవకాశం రావడం ఆనందదాయకామని అన్నారు. ఉద్యమ రథసారథి కోదండరామ్ గారికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సమ్మెకు సంఘీభావంగా వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### హుస్నాబాద్ ఆర్టీసీ జేఏసీ

**హుస్నాబాద్, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు)**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హుస్నాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్టీసీ సమ్మెలో భాగంగా సమ్మెకు సంఘీభావంగా వచ్చి నిరసన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నందుకుగాను హుస్నాబాద్ లోని ప్రతిపక్ష పార్టీలకు, వామపక్ష పార్టీలకు పేరుపేరునా ఆర్టీసీ జేఏసీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం అర్ధరాత్రి ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం అవడంతో శనివారం ఉదయం గం. 5 నుంచి హుస్నాబాద్ బస్సు డిపో నుండి బస్సులు ప్రారంభం కావడం జరిగిందని తెలియజేశారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో మూడు రోజులపాటు సమ్మెలో పాల్గొన్న ప్రతి ఆర్టీసీ కార్మికునికి ఈ సందర్భంగా ధన్యవాదాలు చెప్పారు.

# మంథని బస్టాండ్‌లో ఆర్టీసీ కార్మికుల కృతజ్ఞత కార్యక్రమం

**మంథని, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు)**



మంథని బస్టాండ్ నందు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికుల 32 డిమాండ్లను అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీదర్ బాబు, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, చీఫ్ విప్ వడ్లూరి లక్ష్మణ్‌లకు ఆర్టీసీ జెఏసి తరఫున కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించబడింది. మంథని ఆర్టీసీ జెఏసి చైర్మన్ కె కె. రెడ్డి మరియు వైస్ చైర్మన్ వి. ఐలయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కుడుదుల వెంకన్న, కౌన్సిలర్ సమ్మయ్య, కూర కోటేష్, ఎంఎస్. రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మరియు ఆర్టీసీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 25 (ప్రజా తీర్పు)**



ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ఎనగందుల తిరుపతి తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు తక్షణమే స్పందించారు. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 1,50,000 రూపాయల విలువ గల గాజ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




# బాసర అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్

**(కపిల్ వాగ్మారే, ప్రజాతీర్పు భైంసా) ఏప్రిల్ 25**

నిర్మల్ జిల్లా బాసరలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రముఖ తెలుగు సినిమా దర్శకుడు హరీష్ శంకర్ ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు,అధికారులు దర్శకుడికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాఠక్ ఆయనకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గబ్బర్ సింగ్, ఉస్తాద్ భగత్ సింగ్, మిస్టర్ బచ్చన్, మిరపకాయ్ వంటి సినిమాలు విజయవంతం కావడానికి అమ్మవారి ఆశీస్సులేనన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా కొండగట్టు అంజన్న స్వామి ఆలయ అభివృద్ధి జరిగేందుకు కృషి చేస్తున్నారని, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం వారిని కూడా ఇక్కడికి తీసుకువచ్చి తన వంతుగా ఆలయ అభివృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు చేపడతానన్నారు. వీరి వెంట ఆలయ ఏఈఓ గంగా శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ సాయిలు, సీ సీ పర్యవేక్షకులు సాయి, అర్చకులు పవన్ దీక్షిత్ బాసర్కర్ హరీష్, వేద పండితులు సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ నియోజకవర్గ అఖిల భారత యాదవ మహాసభ నూతన కమిటీ ఎన్నిక

**(మదు, ప్రజాతీర్పు సూర్యాపేట) ఏప్రిల్ 25**



స్థానిక పద్మశాలి భవనంలో అఖిల భారత యాదవ మహాసభ నియోజకవర్గ స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్,ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు మరియు లింగమంతుల పెద్దగట్టు చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ విచ్చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల వెంకయ్య యాదవ్,గొట్టే రామయ్య యాదవ్, యల్లావుల రాములు,జక్కుల శంభయ్యల సూచనల మేరకు ఈ సందర్భంగా హుజూర్ నగర్ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షులుగా జక్కుల మల్లయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా జడ సత్యనారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా జక్కుల శంభయ్యా యాదవ్, మరియు కోశాధికారిగా యాల్లావుల రమేష్ యాదవ్ నియామకమయ్యారు. అలాగే సహాయ కార్యదర్శులుగా సోమనబోయిన బాలరాజు, బత్తుల శంకర్,పండగ కొరివిరయ్య, మేకల ఆంజనేయులు, చింతల వెంకటేశ్వర్లు, మరియు కార్యవర్గ సభ్యునిగా బొమ్మన బోయిన సైదులును మరియు టౌన్ అధ్యక్షులుగా గొట్టెనాగరాజు యాదవ్ నుఎన్నుకోవడం జరిగింది. యాదవ సామాజిక వర్గ బలోపేతానికి, హక్కుల సాధనకు నూతన కమిటీ కృషి చేయాలని ఈ సందర్భంగా పెద్దలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల వెంకన్న, జిల్లా నాయకులు కోడి లింగ యాదవ్,చింతకాయ లింగయ్య యాదవ్ మరియు హుజూర్ నగర్ యాదవ పెద్దలు చింతకాయల సైదులు,జక్కుల జయ రామ్,జడ అంజి, జడ రామకృష్ణ ,గొట్టే కిరణ్ ,కొండలు,గడ్డం అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## రత్నాపూర్ రాంనగర్‌లో బోరింగ్ల మరమ్మత్తు

**రామగిరి, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు)**

రామగిరి మండలంలోని రత్నాపూర్ రాంనగర్‌లో శనివారం రోజున బోరింగ్ల మరమ్మత్తు పనులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం సర్పంచ్ పల్లె ప్రతిమ పివిరావు ఆధ్వర్యంలో జరిగినది. కార్యక్రమంలోఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మనితేజ, జుట్టు యశోదా, పంచాయితీ కార్యదర్శి గంగుల సంతోష్, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి

**హుస్నాబాద్, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు)**

ధాన్యం కేంద్రాలలో కొనుగోళ్లు వేగవంతంగా లేకపోవడం వలన రైతులు రోజుల కొద్దీ కొనుగోలు కేంద్రాలలోనే కాలం గడుపవలసి వస్తుందని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. అసలే ఎండలు మండి పోతున్నాయి. మరో పక్కన వాతావరణ పరిస్థితిలో రోజుకో తీరుగా ఉంటున్నాయని అన్నారు. ధాన్యం అమ్ముకునే రైతులు ఆందోళనతో కాలం గడుపుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో నాణ్యమైన గన్ని సంచులు పంపిణి చేయలేక పోతున్నారని, ప్రతి కొనుగోలు కొనుగోలు కేంద్రంలో కనీసం రోజుకు మూడు వేల క్వింటాల్స్ అయినా కొనుగోళ్లు జరగాలి కానీ అలా జరిగినట్లు కనబడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోళ్లు వేగవంతం జరిగితేనే రైతులు ఇబ్బందులు లేకుండా ఉంటాయని, కనీసం ఇప్పటికైన కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతరబోయిన శ్రీనివాస్ మరియు రైతులు పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన సర్పంచ్ బోడా బాలు నాయక్

**(పొనకంటి ఉపేందర్ రావు, ప్రజాతీర్పు టేకులపల్లి) ఏప్రిల్ 25**

టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాల సందర్భంగా టేకులపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బోడా బాలు నాయక్ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ.25 వేలు ఆలయ కమిటీకి అందజేశారు. సర్పంచ్ బోడ బాలు నాయక్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు గుడి బాగోగులకు అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు సర్పంచుకు కృతజ్ఞతలు తెలిపారు.



## హిందూ ఏక్తా యాత్ర జయప్రదం చేయండి

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఏప్రిల్ 25**

హనుమాన్ జయంతి ( మే 12 ) సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హిందూ ఏక్తాయాత్రకు బిజెపి శ్రేణులు సిద్ధం కావాలని, యాత్రను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ లో బిజెపి ముఖ్య నేతలతో హిందూ ఏక్తాయాత్ర సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కరీంనగర్ లో ప్రతి ఏటా హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో హిందూ ఏక్తా యాత్ర నిర్వహించడం ఒక ఆనవాయితీగా వస్తుందన్నారు. హిందువుల సంఘటత శక్తిని చాటేందుకు , లక్షలాదిమందితో జరిగే ఈ యాత్రకు తెలంగాణ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు వచ్చిందని తెలిపారు. కరీంనగర్లో జరిగే భారీ ఆధ్యాత్మిక కార్యక్రమంగా హిందూ ఎక్తాయాత్రకు ఖ్యాతి, గుర్తింపు లభించిందన్నారు. గత 12 ఏళ్లుగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం నగరాన్ని కాషాయమంగా మార్చుతూ , ప్రతి ఏటా ఎంతో ఘనంగా , వైభవంగా బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్నారని తెలిపారు. వైశ్య భవన్ నుండి ప్రారంభమై కరీంనగర్లోని ప్రధాన కూడళ్ల మీదుగా కొనసాగే ఈ యాత్ర అశేష హిందూ బంధువుల, వివిధ హిందూ సంఘాల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఆ దిశలోనే బిజెపి శ్రేణులు సైతం హిందూ ఏక్తా యాత్ర ను విజయవంతం చేయడానికి తగిన కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మేయర్ కొలగని శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ సునీల్ రావు , కార్పొరేటర్ లు , నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు..

# ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 25**



ప్రత్యేక సమగ్ర ఓటర్ల జబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉప పాలనాధికారి చంద్రకళ లతో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ శాతాన్ని పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఓటర్ల జాబితాలు https://ceotelangana.nic.in, https://ceotelangana.nic.in, ఓటర్ సర్వీస్ పోర్టల్ https://voters.eci.gov.in, https://voters.eci.gov.in లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు (రెగ్యులర్, ఒప్పంద, పొరుగు సేవలు, దినసరి, ఇతరులు), వారి కుటుంబ సభ్యులు తాము నమోదు చేయబడిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులను సంప్రదించి 2002 ఓటర్ల జాబితాలో ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి వివరాలను ధ్రువీకరించి తొలగించాలని/ సవరించాలని తెలిపారు. ఓకే నియోజకవర్గంలో చిరునామా మార్చుకున్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి సరైన చిరునామాలో ఓటు నమోదు చేయాలని, ఇతర నియోజకవర్గాలు మారిన ఓటర్లను ప్రస్తుత జాబితా నుండి తొలగించాలని తెలిపారు. జిల్లాలో డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని, ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు దినపత్రికలు, స్థానిక ఛానల్లలో స్క్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్, గ్రామీణ ప్రాంతాలలో చెత్త సేకరణకు ఉపయోగించే వాహనాల ద్వారా టామ్ టామ్ ప్రచారం నిర్వహించి ఓటర్లను చైతన్యపరచాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య బాధితుడికి రూ.1 లక్ష ఎల్ఓసి పత్రం అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**(వినోద్, ప్రజాతీర్పు మేడ్చల్ మల్కాజిగిరి) ఏప్రిల్ 25**

మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి డివిజన్ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుడికి శుక్రవారం రూ.1 లక్ష విలువైన ఎల్ఓసి లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాన్ని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. బోయిన్‌పల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారుడికి పత్రాన్ని అందించి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పెద్ద ఆసరాగా నిలుస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం ఆపన్నహస్తంలా తోడ్పడుతోందని తెలిపారు. సీఎం సంక్షేమ సహాయనిధి ద్వారా అర్హులైన ప్రజలు వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసుకుని ప్రయోజనం పొందాలని సూచించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రజల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్ధన్, నవీన్, జ్ఞానేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధికి భక్తుడి విరాళం

**(కవ్వాల సురేందర్, ప్రజా తీర్పు, వేములవాడ) ఏప్రిల్ 25:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాల కోసం భక్తుడు విరాళం అందజేశారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడకు చెందిన దండి శ్రీనివాస రావు - వ్రాజిత దంపతులు రూ.1,00,116/- ను ఆలయ అభివృద్ధి నిధికి విరాళంగా సమర్పించారు. ఈ విరాళాన్ని దేవస్థానం ఏఈఓ జి. అశోక్ కుమార్ కు అందజేశారు.





## రోహన్ హాస్పిటల్ 25వ వార్షికోత్సవ కానుకగా "దేవి పుత్రిక"

### ఏడాది పాటు ఉచిత డెలివరీ సేవలు

**( పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 25**

రోహన్ హాస్పిటల్ మహిళా ఆరోగ్య మరియు సంతాన సాఫల్య కేంద్రం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం సమాజ సేవకు అంకితమైన మహత్తర కార్యక్రమం "దేవి పుత్రిక" ను ప్రారంభించింది. ఈ ప్రత్యేక సేవా కార్యక్రమం ద్వారా ఆసుపత్రిలో ప్రసవించే గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీ అయినా, సిజేరియన్ (ఆపరేషన్) డెలివరీ అయినా పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం ప్రకటించింది. ఈ ఉచిత సేవలు ఏడాది పాటు నిరంతరంగా అందుబాటులో ఉంటాయని వెల్లడించింది.అఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, పేద మరియు మధ్య తరగతి గర్భిణీలకు ఈ కార్యక్రమం గొప్ప ఊరటనివ్వనుందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రసవ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించడంతో పాటు, సురక్షిత మాతృత్వానికి ఇది ఒక పెద్ద అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా అదనపు జిల్లా స్పెషల్ జడ్జ్ నీరజ గారు మరియు బియన్ రావు గారు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళా ఆరోగ్యం మరియు సంతాన సాఫల్యానికి ప్రాధాన్యతనిస్తూ సమాజానికి ఉపయోగపడేలా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా ఉచిత డెలివరీల వంటి సేవలు పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో మేలు చేస్తాయని, ఇది సమాజానికి ఆదర్శప్రాయమైన కార్యక్రమమని ప్రశంసించారు. రోహన్ హాస్పిటల్ గత 25 ఏళ్లుగా మహిళా ఆరోగ్యం, గర్భిణీ సంరక్షణ, ప్రసూతి సేవలు మరియు శిశు ఆరోగ్య రంగాల్లో విశేష సేవలు అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. భవిష్యత్తులో కూడా ప్రజలకు నాణ్యమైన, అందుబాటు వైద్య సేవలను మరింత విస్తృతంగా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.


## మణిపూర్‌లో మళ్లీ హింసాకాండ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: శాంతి భద్రతల సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో కేంద్ర ప్రభుత్వ తీరుపై రాజకీయ విమర్శలు తీవ్రమవుతున్న తరుణంలో మణిపూర్‌లోని ఉఖ్రుల్ జిల్లాలో శుక్రవారం ఉదయం జరిగిన తాజా హింసాకాండలో ముగ్గురు మరణించారు. పర్వత ప్రాంత జిల్లాల్లో కొనసాగుతున్న అస్థిరతను ఈ ఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ముల్లం గ్రామ సమీపంలో ఉదయం 11.25 గంటల ప్రాంతంలో ఇద్దరి మృతదేహాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. వారి శరీరాలపై బుల్లెట్ గాయాలు ఉన్నాయి. అదేరోజు తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో నాగాలు అధికంగా నివసించే టాంగ్‌ఖుల్ గ్రామ సమీపంలో సాయుధ గ్రూపుల మధ్య భీకర కాల్పులు జరిగాయి.

# ఫీజ్ రియంబర్స్ మెంటుకు మంగళం పాడాలని చూస్తున్న కాంగ్రెస్

### ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ చింతల పవన్ కుమార్

**హుస్నాబాద్, ఏప్రిల్ 25 (ప్రజాతీర్పు)**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల విడుదలకై ఏబీవీపీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించి ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హాస్టల్ కో కన్వీనర్ చింతల పవన్ కుమార్ మాట్లాడుతూ.... పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందించాలనే సదుద్దేశంతో తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతున్నదని, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై ప్రైవేట్ విద్యాసంస్థలు , హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ప్రభుత్వాన్ని ఈ పథకం అమలుకు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాలని పదే పదే అడిగినప్పటికీ కౌంటర్ దాఖలు చేయని కారణంగా "ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసుకోవచ్చని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది." ఇది ఒక రకంగా చెప్పాలంటే ప్రభుత్వమే ఉద్దేశపూర్వకంగా ఇలాంటి నిర్ణయానికి కారణం అయిందని అన్నారు. లక్షలాది మంది పేద విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మా, లా, మెడిసిన్ లాంటి కోర్సులు చదివి దేశ విదేశాల్లో స్థిరపడి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తున్నారంటే దానికి కారణం "ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం" అని, ప్రతీ యేట 14 లక్షల మంది విద్యార్థులు ఈ ఫీజు రీయింబర్స్ మెంట్ పథకంపై ఆధారపడి చదువుకుంటున్నారని, ఆయా కోర్సులలో ప్రభుత్వ హామీ మేరకే ఫీజు రీయింబర్స్ మెంట్ వస్తుందని, అడ్మిషన్లు పొందారు కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వ తీరుతో విద్యార్థిలోకం అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నదని వాపోయారు.రూ. 10000 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయకపోవడమే కాకుండా, ఇప్పుడు మొత్తమే ఈ స్కీంకి "మంగళం"పాడాలని ప్రభుత్వం చూస్తున్నదని అన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఫీజురియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయడానికి కృషిచేసి విద్యార్థుల లోకాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసిద్ధిపేట జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, హుస్నాబాద్ నగర సంయుక్త కార్యదర్శి అంజి, విరాట్, శశి కుమార్, మణికంఠ, పూర్ణ చందర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో ఘనంగా హిందూ సమ్మేళనం - ధర్మ పరిరక్షణకు ఐకమత్యమే మార్గం

(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్. 25



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం ఉప మండలం ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించిన హిందూ సమ్మేళనం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. హిందూ సమాజ ఐక్యతను చాటిచెబుతూ జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ముఖ్య అతిథుల సందేశం: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమాన్ యోగేష్ ప్రభు స్వామీజీ జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,... సనాతన ధర్మం ప్రపంచానికి శాంతిని బోధిస్తుందని, అటువంటి ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందన్నారు. ముఖ్య వక్తలుగా పాల్గొన్న శ్రీ కుర్ర జయదేవ్ మరియు శ్రీమతి తిరుమల వనజ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా హిందూ సమాజం ఐకమత్యంతో ఉన్నప్పుడే ధర్మ బలోపేతం సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. భారీగా తరలివచ్చిన జనసందోహం: మహేశ్వరం ఉప మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు మరియు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. హిందూ సమాజ బలోపేతం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు: కార్యక్రమంలో భాగంగా శ్రీ అక్షర స్కూల్ మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తి పాటలకు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ముగింపు: హిందూ సమాజంలో చైతన్యం నింపడానికి, యువతలో ధర్మం పట్ల అవగాహన కల్పించడానికి ఇటువంటి సమ్మేళనాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. జై శ్రీరామ్ నినాదాలతో మహేశ్వరం పురవీధులు మారుమోగాయి. .సౌజన్యంతో. నిర్వాహకులు, హిందూ సమ్మేళనం,మహేశ్వరం ఉప మండలం.



# రాజన్న ఆలయ గోశాలకు వరిగడ్డి వితరణ

(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) ఏప్రిల్ 25:

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గోశాలకు వరిగడ్డి వితరణ కార్యక్రమం నిర్వహించబడినది. గంభీరావుపేట పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న గూడ దేవేందర్ రెడ్డి శనివారం మూగజీవాలపై తన మమకారాన్ని చాటుతూ మొత్తం 342 వరిగడ్డి కట్టలను గోశాలకు అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "మూగజీవాల సంరక్షణ మన అందరి బాధ్యత. ముఖ్యంగా ఈ ఎండాకాలంలో గోశాలల్లో ఉన్న పశువులకు తగిన ఆహారం అందించడం చాలా అవసరం. చిన్న సహాయం చేసినా పెద్ద ఉపశమనం కలిగిస్తుంది. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమవంతు సహాయం చేయాలి" అని విజ్ఞప్తి చేశారు. అలాగే, గతంలో కూడా తాను పలుమార్లు గోశాలకు వరిగడ్డి వితరణ చేసినట్లు తెలిపారు.



# మల్లారెడ్డి కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యత.. రూ.33 లక్షల తో సీసీ రోడ్డు పనులు వేగవంతం

(వినోద్, ప్రజాతీర్పు మేడ్చల్ మల్కాజిగిరి) ఏప్రిల్ 25

మల్కాజిగిరి నియోజకవర్గం యాప్రాల్ డివిజన్ 189 పరిధిలోని కౌకూర్ ప్రాంతం మల్లారెడ్డి కాలనీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సీసీ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కాలనీలో రూ.33 లక్షల వ్యయంతో రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెల్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, మల్లారెడ్డి కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలుకు నిదర్శనమని తెలిపారు. ఈ పనులు పూర్తయితే మొత్తం కాలనీకి నాణ్యమైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. గత ఏడాది మార్చిలోనే ఈ సమస్యను మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కౌకూర్‌లోని పాత వెంచర్లలో ఒకటైన మల్లారెడ్డి కాలనీ చాలా కాలంగా రోడ్ల సమస్యతో ఇబ్బందులు పడుతోందని చెప్పారు. పలువురు నాయకులను ఆశ్రయించినా పరిష్కారం కాలేదని, వెంటనే స్పందించిన మైనంపల్లి హనుమంతరావు జీహెచ్ఎంసీ కమిషనర్‌తో మాట్లాడి పనులు ఆలస్యం కాకుండా ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకున్నారని వెల్లడించారు. అలాగే మల్లికార్జున్ స్వయంగా పనులను పరిశీలించి, కాలనీలో భారీ వాహనాలు సులభంగా రాకపోకలు సాగించేలా రోడ్ల వెడల్పును కూడా సమీక్షించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని అన్నారు. మాజీ కార్పొరేటర్ జితేందర్ నాథ్, మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డికి మల్లికార్జున్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ జనరల్ సెక్రటరీ శివరాజ్, కాలనీ అధ్యక్షుడు నవీన్, సీఐ రామ్‌చందర్, ధర్మారెడ్డి, రామకృష్ణ, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, కిరణ్, చంద్రయ్య, కాంట్రాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఛేజింగ్‌లో కింగ్స్.. రికార్డు లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించిన పంజాబ్..!

పంతొమ్మిదో సీజన్‌లో ఓటమెరుగని పంజాబ్ కింగ్స్(ూబఅయిఖఎ ఖఱఅస్త్రం) ఐపీఎల్ చరిత్రను తిరగరాసింది. ప్రత్యర్థి మారినా, లక్ష్యం ఎంతైనా సరే అలవోకగా ఛేదిస్తున్న పంజాబ్ ఈ టోర్నీ చరిత్రలోనే అత్యధిక స్కోర్‌ను ఉఫ్‌మనిపించి రికార్డు నెలకొల్పింది. కేఎల్ రాహుల్(152 నాటౌట్) సెంచరీతో 265 పరుగుల సవాల్ విసిరిన ఢిల్లీకి షాకిస్తూ ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ సింగ్(76), ప్రియాన్ష్ ఆర్య(43)లు ఆకాశమే హద్దుగా చెలరేగి విజయానికి బాటలు వేశారు. స్వల్ప వ్యవధిలోనే మూడు వికెట్లు పడినా.. శ్రేయాస్ అయ్యర్(71 నాటౌట్) మరోమారు కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. ఆరు వికెట్లతో విక్టరీ కొట్టని పంజాబ్ 13 పాయింట్లతో అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది.



# నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావం = కదం తొక్కిన జాగృతి నాయకులు

## టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కప్పటి.పాండు రంగారెడ్డి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు

(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్. 25

రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి.పాండురంగారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాజకీయ యవనికపై సరికొత్త చరిత్రకు నాంది పలకబోతున్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారి నూతన పార్టీ ఆవిర్భావ సభకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి కార్యకర్తలు, యువకులు మరియు మహిళలు భారీ ఎత్తున తరలివెళ్లారు. మేడ్చల్ జిల్లా మునిరాబాద్ వేదికగా జరగనున్న ఈ చారిత్రాత్మక సభ కోసం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు రంగారెడ్డి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో యవకులు మహిళలు సమరశంఖం పూరించారు. ఈ ర్యాలిని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. వాహనాల్లో బయలుదేరిన కార్యకర్తల నినాదాలతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి తరలివెళ్ళారు. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగా రెడ్డి మరియు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి సంయుక్తంగా విలేఖరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు: ?"రాష్ట్ర ప్రజల పూర్తి ఆశీర్వాదం కవితక్కకు ఉందని. తెలంగాణ ప్రగతి రథంలో సరికొత్త యుగాన్ని ఆవిష్కరించడమే లక్ష్యంగా ఈ నూతన పార్టీ ఆవిర్భవిస్తోందని. రాబోయే రోజుల్లో కవి తక్క రాష్ట్ర పగ్గాలు చేపట్టి, ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేసారు. ఇది కేవలం ఒక పార్టీ స్థాపన కాదు, తెలంగాణ పునర్నిర్మాణం కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం." అని ?ప్రజా సమస్యలే అజెండాగా.. ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసే కవితక్కకు పేద ప్రజల అండ పుష్కలంగా ఉందని వారు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం, మెజారిటీ ప్రజల ఆకాంక్ష మేరకే ఈ నూతన రాజకీయ ప్రయాణం మొదలైందని వారు స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై వారు విమర్శలు గుప్పిస్తూ.. "నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసి, కేవలం నిధుల సమీకరణలోనే నిమగ్నమై ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. ప్రజల పక్షాన నిలబడి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే మా నూతన టిఆర్ఎస్ పార్టీ ప్రధాన ఉద్దేశ్యం" అని ధీమా వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో యువత, మహిళా విభాగానికి చెంది న కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 1)కప్పాటి పాండురంగా రెడ్డి తెలంగాణ,జాగృతి( టిఆర్ఎస్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు 2)మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి,తెలంగాణ జాగృతి (టిఆర్ఎస్) రంగారెడ్డి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు.



# మహేశ్వరం డిపో ఎదుట సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కార్మికుల పాలాభిషేకం

(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) ఏప్రిల్. 25

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు.. గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న సందర్భంలో జేఏసీ నాయకులతో ప్రభుత్వం మాట్లాడి ఆర్టీసీ కార్మికులకు కట్టుబడి ఉన్నాము అంటూ కార్మికులను ప్రభుత్వ రంగంలో చేరుస్తామని చెప్పడంతో.. డిపో సిబ్బంది కార్మికులు సమ్మెను విరమించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి పాలాభిషేకం చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో డిపో మేనేజర్ లక్ష్మీ సుధా ఏ ఎఫ్ జనార్ధన్ మరియు జేసీ చైర్మన్ శంకర్ నాయక్ కన్వీనర్ పాషా జితేందర్ జయేందర్ కృష్ణ షరీఫ్ ఖాన్ జగన్ సుధాకర్ ఆర్ పి నాయక్ రాఘవేందర్ మరియు మెకానిక్ సోదరులు కార్మికులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# ప్రజాస్వామ్యం లో పాత్రికేయులల పాత్ర కీలకం

## బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు

(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఏప్రిల్ 25

ప్రజాస్వామ్యం లో జర్నలిస్ట్ ల పాత్ర కీలకం. ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా ఉండాలనీ టిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు అన్నారు. శనివారం వేములవాడలోని వారి నివాసంలో నూతనంగా ఇటీవల ఎన్నికైన టీయూడబ్ల్యూజే ఐజేయు కార్యవర్గాన్ని సన్మానించి వారితో కాసేపు మాట్లాడారు. వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి పేరుతో ఎలా నడుస్తుందో మీరు, ప్రజలందరూ చూస్తున్నారని అన్నారు. రాజన్న కోడెలకు రక్షణ లేకుండా పోయింది. గడ్డి స్కామ్, వివిధ స్కాములు విపరీతంగా పెరిగాయని కోడెలకు ప్రతిసారి ప్రమాదా లు జరుగుతున్నాయి పట్టించుకునే వారు కరువైయ్యారని అభివృద్ధికి నేను ఎప్పుడూ అడ్డు కాను కానీ అభివృద్ధి కార్యక్రమాల్లో అవినీతి ఉండకూడదు. నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. కలెక్టర్ బీఆర్ఎస్ నేతలను బెదిరింపులు చేసేందుకు ప్రయత్నం చేశారు.. ఎక్కడ వెనుకడుగు వేయకుండా అందరికీ అండగా ఉంటానని అన్నారు. నాయకుల దగ్గర దమ్ముంటే అధికారులు తప్పులు చేయకుండా ఉంటారని వేములవాడలో జరిగే ప్రతీ అవినీతి కీ సాక్షాలు తన దగ్గర ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు దండి సంతోష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాపెల్లి శ్రీనివాస్ తో పాటు కార్యవర్గం పాల్గొన్నారు.

# ఐపీఎల్‌లో వైభవ్ తుఫాన్.. ఈసారి 36 బంతుల్లోనే సెంచరీ..!



భారత క్రికెట్‌లో శరవేగంగా దూసుకెళ్తున్న వైభవ్ సూర్యవంశీ ( ఎ ఖ ఆ ఎ ష్ట్ర ఖ జ వాశీశీతీఝఝఅంష్ట్రఆ) ఆటకు రికార్డులు బద్దలవుతున్నాయి. ఈ ఏడాది అండర్-19 వరల్డ్‌కప్‌లో భారీ శతకంతో టీమిండియాను గెలిపించిన వైభవ్.. ఐపీఎల్‌లో రెండో శతకం బాదేశాడు. పంతొమ్మిదో సీజన్‌లో బుమ్రా, సిరాజ్, కమిన్స్ లాంటి తోపు బౌలర్లను ఉతికేస్తున్న ఈ చిచ్చరపిడుగు 36 బంతుల్లో వంద కొట్టేశాడు. జైపూర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ ఐపీఎల్‌లో మూడో వేగవంతమైన సెంచరీ నమోదు చేశాడు. జూనియర్ క్రికెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ స్టార్‌గా అవతరించాడు. నిరుడు అందర్నీ ఆశ్చర్యపరుస్తూ 35 బంతుల్లో సెంచరీతో చరిత్ర సృష్టించిన ఈ 15 ఏళ్ల కుర్రాడు ఈసారి సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 36 బంతుల్లోనే వందతో చెలరేగాడు. తద్వారా ఐపీఎల్‌లో మూడో, రెండో వేగవంతమైన శతకాలు తన పేరిట రాసుకున్నాడీ బుడ్డోడు.



# నేను నెలకు ఖర్చు పెట్టేది అంతే.. సీరియల్ డబ్బులన్నీ వాటికే

బుల్లితెరపై తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సౌమ్యారావు. సీరియల్ నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, జబర్దస్త్‌తో అనుబంధం, అలాగే తెలుగు ప్రేక్షకుల పట్ల తనకున్న అభిమానం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బుల్లితెరపై తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సౌమ్యారావు. సీరియల్ నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, జబర్దస్త్‌తో అనుబంధం, అలాగే తెలుగు ప్రేక్షకుల పట్ల తనకున్న అభిమానం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కర్ణాటకకు చెందిన సౌమ్య, తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టే ముందు కన్నడలో యాంకర్‌గా మరియు న్యూస్ రీడర్‌గా పనిచేశారని తెలిపారు. ఆమె జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్‌లో డబుల్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకున్నారు. సౌమ్య మొదట తెలుగు సీరియల్స్‌లో నటించి, ఆ తర్వాత జబర్దస్త్ వేదికపై యాంకర్‌గా ఒక సంవత్సరంన్నర పాటు పనిచేశారు. తెలుగు భాషపై పట్టు లేకపోయినా, ఆమె తన శైలితో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. జబర్దస్త్‌లోకి అడుగుపెట్టేటప్పుడు, తెలుగు రాకపోవడం వల్ల ప్రేక్షకులు తనను ఆదరించరేమోనని సౌమ్య భయపడ్డారు. తెలుగు ప్రేక్షకులు తనను అద్భుతంగా ఆదరించారని, ఆమె అంచనాలను మించి మద్దతు ఇచ్చారని తెలిపారు. ఈ అనుభవం తన జీవితంలో ఒక మలుపు అని సౌమ్య తెలిపారు. తెలుగు ప్రేక్షకుల అభిమానం వల్ల తన మాతృభాష కన్నడతో పాటు తెలుగు భాషపై కూడా ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని ఆమె అన్నారు. అలాగే ఆమె యూట్యూబ్ ఆదాయం, నెలవారీ ఖర్చులు, నివాసం, సంబంధాల వంటి విషయాలపై క్లారిటీ ఇచ్చింది సౌమ్య. సోషల్ మీడియా వినియోగంపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రజలు తమ వ్యక్తిగత జీవితంలోని ప్రతీ విషయాన్ని పంచుకుంటున్నారని సౌమ్య రావు అన్నారు. తన యూట్యూబ్ ఛానెల్ గురించి మాట్లాడుతూ, ఆమెకు ఒక యూట్యూబ్ ఛానెల్ ఉందని, అయితే అది ప్రస్తుతం యాక్టివ్‌గా లేదని తెలిపారు. గతంలో దాని ద్వారా ఆదాయం వచ్చిందని, కానీ ఇప్పుడు లేదని స్పష్టం చేశారు. తన నెలవారీ ఖర్చులు సుమారు రూ.50,000 మాత్రమే అని, అంతకంటే ఎక్కువ ఉండవని ఆమె స్పష్టం చేశారు. ఒక సాధారణ ఆర్టిస్ట్‌గా నెలకు రూ.30,000 నుండి రూ.40,000 ఉంటే చాలని అభిప్రాయపడ్డారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust
Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020